

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS.

ఆంధ్రపత్రిక

302164

Regd. No H. 506 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 52. సంచిక 132

కవిరాజ్ ఎస్. ఎన్. సేన్ వారి
* బసంత కుసుమాకర రస *
జ్వర వ్యాధులను వర్షపు సంబంధమైన వ్యాధులను నివారియును.
కవిరాజ్ ఎస్. ఎన్. సేన్ & కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్
18/1 & 19 లోయర్ చిత్పూర్ రోడ్, కలకత్తా — 1

విజయవాడ, బుధవారం 11-8-1965 THE ANDHRA PATRIKA MORNING * 6 పుటలు : 8 పైసలు

'కాశ్మీర్ లో పాక్ మూకతో నేడుకూడా పోరాటం: 47 నాటిస్థితి'

శ్రీనగర్ లో ఇందిరాగాంధి ప్రకటన: ప్రధానికి పరిస్థితి వివరణ

గెరిల్లా తరహా యుద్ధం పాక్ లక్ష్యమైనట్లు ఖైదీల వద్ద సాక్ష్యాధారాలు: పరిస్థితిపై ప్రభుత్వ ప్రతినిధి వెల్లడి

శ్రీనగర్, ఆగస్టు 10

కాశ్మీర్ లోయలో అక్రమ ప్రవేశంచేసిన సాయుధ పాకిస్తానీ దుండగీండ్రకు, భారత సేనలకు మధ్య నేడుకూడా అనేక సంఘర్షణలు జరిగాయనీ, వీటిలో పాకిస్తానీయులకు ఎక్కువ జనష్టం కలిగిందనీ కేంద్ర సమాచార శాఖా మంత్రిణి శ్రీమతి ఇందిరాగాంధి నేడు ఇక్కడి పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రకటించారు.

ఈ సాయుధ పాకిస్తానీయులలో అనేకులను మన సైన్యాలు ఖైదీలుగా పట్టుకున్నారు. వారిలో పాకిస్తాన్ సైనికులు కూడా ఉన్నారు..

శ్రీమతి గాంధి ఇంకాఇలాలన్నారు. "నేడు చాలాచోట్ల సాయుధ దుండగీండ్రు మన భద్రతా దళాలతో ముఖాముఖి సంఘర్షణలను సాధ్యమైనంతవరకు తప్పించుకోవాలనే చూశారు. వారుకొన్ని పశువులను చంపివేశారు. అమాయక గ్రామీణులను పీడించటం, దోచుకొనడం చేశారు.

పరిస్థితులు అదుపులోనే ఉన్నప్పటికీ ఇంకా తీవ్రంగానే ఉన్నాయని చెప్పాలి."

కాశ్మీర్ పరిస్థితిని గురించి శ్రీమతి గాంధి ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రికి, దేశీయ వ్యవహారాల మంత్రి శ్రీ నందాకు తెలియజేశారు.

ప్రస్తుత పరిస్థితులు 1947 లో పాకిస్తాన్ పుష్టించిన తీరులోనే ఉన్నాయని ఆమె ప్రకటించారు.

ఈ పాకిస్తాన్ దుండగీండ్ర నుంచి స్వాధీనం చేసికొన్న ఆయుధాలపై గల పాకిస్తాన్ ముద్రలను తెలిపివేయడానికి ప్రయత్నించారు.

జమ్మూ కాశ్మీర్ యుద్ధ విరమణరేఖ పొడవునా, పాకిస్తాన్ సాయుధ దుండగీండ్ర మూకలు, సంతెవలను యుద్ధ రాక పోకల మార్గాలనుధ్వంసంచేయడానికి పంపబడుతున్నారనీ, వారిని అదుపుచేయడానికి, పట్టుకోడానికి సైనికుల చర్యలు, 'గాలింపు' కూడా హెచ్చు చేయబడ్డాయని ప్రభుత్వ ప్రతినిధి ప్రకటించారు.

ఇటీవల పాకిస్తాన్ నాయకులు బెదిరించిన "అల్జీరియా తరహా గెరిల్లా పోరాటం చేస్తామనే ప్రకటనల దృష్ట్యా ఈ పరిస్థితులను పరిశీలించవల్సివున్నదని ఆ ప్రభుత్వ ప్రతినిధి అన్నారు.

కేంద్ర మంత్రివర్గ అత్యవసర సంఘం నేడు ముళ్లీ సమావేశమై కాశ్మీర్ పరిస్థితులను పరిశీలించిన తర్వాతనే పై ప్రకటన జరిగింది.

జమ్మూ—కాశ్మీర్ యుద్ధ విరమణ రేఖ పొడవునానేడు పరిస్థితులు "అదుపులో"ఏచ్చాయని అధికార ప్రతినిధి ఒకరు అన్నారు.

వేర్వేరు రంగాలలో ఇక్కడి సరిహద్దు యుద్ధ విరమణ రేఖ 470 మైళ్ల పొడ

(మిగతా 3 వ పేజీలో)

లోహియా అరెస్టు

పాట్నా, ఆగస్టు 10: పాట్నాలో నిన్న జరిగిన అల్లర్ల సందర్భంగా పోలీసులు నేటి ఉదయం పార్లమెంటు సభ్యుడు డాక్టర్ రామ్ మనోహర్ లోహియాను, బీహార్ శాసన సభలోని కమ్యూనిస్టు పక్షం నాయకుడు శ్రీ సునీల్ ముఖర్జీని, ఎస్. ఎస్. పి. నాయకుడు శ్రీ భోలాప్రసాద్ సింగ్‌ను అరెస్టు చేశారు.

బీహార్ ఎస్. జి. పి. సమాజ్ అధ్యక్షుడు శ్రీ రామేశ్వర్ సింగ్‌ను కూడా పోలీసులు నేటి ఉదయం అరెస్టుచేశారు.

ఈ అరెస్టులన్నీ భారత రక్షణ నిబంధనల క్రింద జరిగాయి. అరెస్టయిన డాక్టర్ లోహియా ప్రభృతులను హజారీబాగ్ సెంట్రల్ జైలుకు తీసుకొని వెళ్ళారు.

డాక్టర్ లోహియా లోకసభ సభాపతికి ఒక తంతిని పంపుతూ, ఆగస్టు 16 వ తేదీన పార్లమెంటరీ కార్యదర్శి జరిగే చర్చలో తాను పాల్గొనడానికిలేనా తనను విడుదల చేసేటట్లు మాదాలని, లేదా చర్చసమయంలో తాను పార్లమెంటు సమావేశానికి హాజరయ్యేటట్లు చర్యలు తీసుకోవాలని కోరారు.

భారత ప్రభుత్వ ప్రధాన న్యాయమూర్తికి కూడా ఆయన ఒక తంతిని యిచ్చారు. తనపై రక్షణ నిబంధనలను ప్రయోగించడంలో అర్థంలేదని, ఆగస్టు 16 వ తేదీన లోకసభలో కశ్మీర్ సమస్యదాన్ని గురించి తనను మాట్లాడకుండా చేయడానికి ఈ చర్య ఉద్దేశించబడినట్లు తాను భావిస్తున్నానని ఆ తంతిలో పేర్కొన్నారు.

లాంఛనప్రాయంగా పిటిషన్ పంపడానికి తనకు పిలుపడలేదని, అందుచేత ఈ తంతినే హేబియస్ కార్పస్ పిటిషన్‌గా పరిగణించాలని కూడా ఆయన అభ్యర్థించారు.

పోలీసులు ఇక కాస్సేపటిలో అరెస్టుచేయనున్నారనగా, శ్రీ లోహియా ఈ తంతులను పంపారు.

శాసనమండలిలోని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఇంద్రదీప్‌సిన్హాను బీహార్ ఎస్. జి. పి. సమాజ్ మాజీ అధ్యక్షుడు శ్రీ రేవతీకాంత్

(మిగతా 2 వ పేజీలో)

స్వతంత్ర సింగపూర్

భారత్ ఆస్ట్రేలియాల గుర్తింపు

న్యూఢిల్లీ ఆగస్టు 10: సింగపూర్‌ను సర్వసత్తాక ప్రతిపత్తిగల కొత్త దేశంగా భారత్ గుర్తించినట్లు నేటి రాత్రి యిక్కడ అధికార పూర్వకంగా ప్రకటించారు.

ఉభయదేశాల మధ్య సన్నిహిత స్నేహ సంబంధాలు అభివృద్ధి చెందగలవని తాము భావిస్తున్నామని భారత ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి సింగపూర్ ప్రధానమంత్రి శ్రీ లీక్వాన్‌యూకు ఒక సందేశం పంపించారు.

ఆస్ట్రేలియా హాతనంగా విడుదల సింగపూర్ దేశాన్ని గుర్తించిందని ప్రధాన మంత్రి సర్ రాబర్ట్ మెంజీస్ నేటి రాత్రి కాన్‌బర్రాలో ప్రకటించారు.

బ్రిటన్ గుర్తింపు

లండన్, ఆగస్టు 10: సింగపూర్‌ను స్వతంత్ర దేశంగా బ్రిటిష్ ప్రభుత్వం గుర్తించినట్లు నేడిక్కడ అధికార ప్రకటన వెలువడింది.

అమెరికా వైఖరి

వాషింగ్టన్, ఆగస్టు 10—మలేసియానుంచి వేర్పాటయిన సింగపూర్‌ను స్వతంత్ర దేశంగా గుర్తించే విషయం అమెరికా పరిశీలిస్తున్నదని విదేశాంగ శాఖ ప్రకటించింది.

ఈ పరిణామం బ్రిటన్ ప్రభుత్వానికి లభ్యర్థం కలిగించిదని విదేశాంగ శాఖ ప్రతినిధి అన్నారు. ఇంతకుమించి ఏమీ వ్యాఖ్యానించలేదు.

అమెరికా అధ్యక్షుడు శ్రీ లిండన్ జాన్సన్ ఓటింగుహక్కుల బిల్లుపై సంతకంచేయడానికి ముందు ప్రసంగించిన దృశ్యం.

కాశ్మీర్ లో మళ్లీ సంఘర్షణల పట్ల సమితి కార్యదర్శి ఆందోళన

భారత్ పాక్ ప్రతినిధులతో థాంట్ చర్చలు: నిగ్రహం చూపాలని విజ్ఞప్తి

న్యూయార్క్, ఆగస్టు 10

కాశ్మీర్‌లో తిరిగి సంఘర్షణలను ప్రేరేపించడంపట్ల, ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్, పాకిస్తాన్‌కు తన "ఆందోళనను" వ్యక్తం చేసినట్లు ఇక్కడ తెలియవచ్చింది.

ఉథాంట్ నిన్న పాకిస్తాన్ రాయబారి శ్రీ అమ్జాద్ అలీతో కాశ్మీర్ పరిస్థితిని గురించి చర్చించి, ఆయనకు తన ఆందోళనను తెలియజేశారు.

ఆతర్వాత భారత తాత్కాలిక ప్రతినిధి శ్రీ బ్రజేష్ చంద్ర మిశ్రాతో కూడా ఉథాంట్ సంభాషణలు జరిపారు.

భారత్ నిగ్రహాన్ని చూపాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

కాశ్మీర్ సంఘటనల పట్ల భారత్ కూడా ఎంతో ఆందోళన చెందుతున్నదని శ్రీ మిశ్రా ఉథాంట్‌కు తెలిపారు.

భారత భూభాగం లోనికి అంగ బలాన్ని, మన్ను సమకూర్చి అక్రమంగా ప్రవేశపెట్టడానికి పాకిస్తాన్ చేస్తున్న ప్రయత్నాలను గురించి, దీనివల్ల కలిగే తీవ్ర పరిణామాలను గురించి భారత్ వ్యాకులత చెందుతున్నదని కూడా శ్రీ మిశ్రా చెప్పారు.

శ్రీ మిశ్రా తర్వాత విలేకరులతో మాట్లాడుతూ,ఇటీవల కాశ్మీర్‌లోజరిగిన పరిణామాలను గురించి తాను ఉథాంట్‌తో చర్చించానని చెప్పారు.

పాకిస్తాన్ రాయబారి శ్రీ అమ్జాద్ అలీ మాట్లాడుతూ సమితి ప్రధాన కార్యదర్శితో తాను చర్చించిన అంశాలలో కాశ్మీర్ లేదని అన్నారు. ఐక్యరాజ్య సమితి వాణిజ్యం, అభివృద్ధిసంస్థ సమావేశంలో పాల్గొనేనిమిత్తం వచ్చే వారంలో జెనీవా వెడుతున్న సందర్భంగా తాను ఉథాంట్‌ను కలుసుకొన్నానని ఆయన చెప్పారు.

త్వాతానికి కారకులవుతున్నారని ఆయన చెప్పారు. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ, జాతి

(మిగతా 5 వ పేజీలో)

కాశ్మీర్ ముఖ్యమంత్రి ప్రకటన

శ్రీనగర్, ఆగస్టు 10: పాకిస్తాన్ గత కొంత రోజులుగా జమ్మూ కాశ్మీర్‌లోని కొన్ని ప్రాంతాలపై పెద్ద యెత్తున దాడి జరుపుతున్నదని కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ బి. ఎస్. సాదిక్ నిన్న సాయంకాలం రేడియోలో ప్రసంగిస్తూ ప్రకటించారు.

సాయుధులైన పాకిస్తాన్ సైనికులు ముజాహిద్‌ల పేరుతో భారత భూభాగం లోనికి చొచ్చుకొని వచ్చారని, ఆటోమాటిక్ రైఫిళ్లను మెషిన్ గన్లను, తుపాకులను వారు తమ వెంట తెచ్చుకొని, తాము కాలుపెట్టిన ప్రతి ప్రాంతం లోనూ ప్రజలను హతమారుస్తూ భయా

న్యూయార్క్ ప్రతిమార్కెట్

న్యూయార్క్, ఆగస్టు 10

ప్రారంభం ధర	29.50
ముగింపు ధర	29 55

విశ్వవిద్యాలయాలు ప్రభుత్వసంస్థలుకావు

శాసన సభ- ప్రతిపక్షాల విమర్శపై మంత్రి శ్రీ నరసింహారావు ఖండన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, ఆగస్టు 10:

విశ్వవిద్యాలయాలు సమర్థంగా పనిచేసేటంతకాలం వాటి వ్యవహారాలలో జోక్యం చేసుకొనే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని రాష్ట్ర న్యాయశాఖామంత్రి శ్రీ పి వి. నరసింహారావు నేడు శాసన సభలో చెప్పారు.

విశ్వవిద్యాలయాల చట్టాలకు ప్రభుత్వం తీసుకువచ్చిన సవరణలో విశ్వవిద్యాలయాలకు వైస్‌ఛాన్సలర్లను నామినేట్ చేయడానికి సూచించినపద్ధతి, ఈ విశ్వవిద్యాలయాలను ప్రభుత్వ సంస్థలుగా రూపొందించగలదని ప్రతిపక్షాలు ప్రభుత్వంపై చేసిన ఆరోపణను న్యాయశాఖామంత్రి తీవ్రంగా ఖండించారు.

బిల్లుపై చర్చకు మంత్రి సమాధానిస్తూ, ప్రముఖ విద్యావేత్తల అభిప్రాయాలు, తెలుసుకుని వివిధ విద్యాసంఘాల నివేదికలు పరిశీలించినమీదటనే ప్రభుత్వం ఈ నామినేషన్‌పద్ధతికి అనుకూలంగానిర్ణయం తీసుకున్నదని చెప్పారు.

మంత్రి సమాధానం అనంతరం ఆ బిల్లులను సంయుక్త పరిశీలన సంఘానికి శాసనసభ నిచ్చేదించింది.

మూడు విశ్వవిద్యాలయాల (సవరణ)బిల్లు (1965). కొఠారి కమిటీ నివేదిక ఆధారంగా రూపొందించినదని, కేంద్రప్రభుత్వం సమానా విశ్వవిద్యాయచట్టాన్ని రూపొందించాలని ఈ నివేదికలో సూచించబడింది.

విశ్వవిద్యాలయాల స్వతంత్ర ప్రతిపత్తి, ప్రాథమిక హక్కులు రాదని, దైవంచిన మార్పు

(మిగతా 3 వ పేజీలో)

ప్రధాని బర్మా పర్యటన

1,2 నెలల్లో సంభవం

రంగూన్, ఆగస్టు 10—భారత ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ఒకటి, రెండు నెలల్లో బర్మాలో పర్యటించవచ్చు భారత విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ కపూర్ నేడిక్కడ వెల్లడించారు.

బర్మా ప్రభుత్వంతో జరిపేందుకు యిక్కడికి వచ్చిన నిపుణుల్లో శ్రీ కపూర్ చెప్పారు.

బర్మాలో పర్యటించేందుకు ప్రధాని పేరు చూస్తున్నారని ఆయన అన్నారు.

బర్మాలో జాతీయం చేసిన భారతీయుల ఆస్తుల విషయం కూడా తమ చర్చలలో అంశం కాగలదని శ్రీ కపూర్ చెప్పారు.

5వ ఉక్కు ఫ్యాక్టరీపై ఆగస్టులోగా నిర్ణయం

— శ్రీ సంజీవరెడ్డి ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, ఆగస్టు 10:

"నాలుగవ పంచవర్ష ప్రణాళికలో 160 లక్షల 70 వేల టన్నుల ఉక్కు ఉత్పత్తి మన దేశంలో జరగాలని ఉక్కు గనుల శాఖవారు ప్రణాళిక రచించారు. ఇందులో ఏ మాత్రము కోతను మేము హర్షించము 5 వ ఉక్కు కర్మాగారం విషయంలో ఆ నెలాఖరుకు కేంద్ర మంత్రివర్గం ఒక నిర్ణయం చేయవలసివుంది" అని కేంద్ర ఉక్కుగనుల శాఖా మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి లేక్‌వ్యూ అతిథి గృహంలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ చెప్పారు.

శ్రీ సంజీవరెడ్డి తాను రేపు జరిగే ప్రదేశ్ కాంగ్రెస్ పక్ష సమావేశానికి హాజరు కావటానికి, న్యూఢిల్లీ వెళ్లండి సమావేశ పరుస్తున్న పార్లమెంటు సభ్యుల సమావేశానికి హాజరు కావడానికి ఇవాళ హైదరాబాద్‌కు ఢిల్లీనుంచి విమానంలో వచ్చారు.

భారతదేశములోని ఉక్కు ఉత్పత్తి కర్మాగారాలు 110 లక్షల టన్నుల సంవత్సరం, వచ్చే ఏడు ఉక్కు [illegible] 8

(మిగతా 3 వ పేజీలో)

నేషనల్ ట్రాన్సిస్టర్

రూ. 68 లకు మాత్రమే.

అన్ని ట్రాన్సిస్టర్లు జపాన్‌లో తయారైనవి. పెద్ద రేడియోవలె ధ్వనించును. శక్తివంతమైన రిసెప్షన్. మీరు నడుస్తూ సంగీతము వినేందుకు వీలుగా బెల్టుతో స్టాండు పంపబడును. 2 యేండ్ల వారంటీ. 2 టార్చి సెల్సుతో పనిచేయును. వినుటకు పూర్తి స్థితిలో పంపబడును. వి. పి. చార్జీలు రు. 4- అదనం. మీఆర్డరు నేడే పంపండి.

VERMA & CO ,(A P.) PostBox No 1222, Delhi-6





GT. (P) 632 7L Greens' Advtg.

వికలాంగులైన విద్యార్థులు

ప్రాథమిక, సెకండరీ విద్యలో ఉచిత వేతనాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 8 : రాష్ట్రంలోని ప్రాథమిక, సెకండరీ పాఠశాలలో వికలాంగులైన విద్యార్థులు 40 మందికి 1965—66 లో విద్యార్థి వేతనాలను ఇస్తారు. 1 నుంచి 5 వ తరగతివరకు గల విద్యార్థులకు 20, ఆరునుంచి పదకొండవ తరగతివరకుగల విద్యార్థులకు మరోఖరైన విద్యార్థివేతనాలను యిస్తారు.

5 వ తరగతివరకు నెలకు రు. 5 లు, పై తరగతులకు నెలకు రు. 10 వంతున సంవత్సరంలో పదినెలలు యిస్తారు. ఆ యా విద్యార్థుల యోగ్యతల ఆధారంగా యీ వేతనాలు యిస్తారు. ఇందుకు సంబంధించిన దరఖాస్తులను ఆ యా బిల్లాల విద్యాశాఖాధికార్లకు ఆగస్ట్ నెలాఖరులోగా పంపాలి.

విద్యా విషయము

హోమియోపతి వైద్యము తెలుగు భాషలో పోస్టల్ శిక్షణద్వారా నేర్పబడును. వివరములకు శ్రీ నారసింహ హోమియో డిస్పెన్సరీ ఉర్లిపాలెం: గుంటూరు జిల్లా (ఎ. పి.

సవరణ నోటీసు

1—8—65 విజయవాడ ఆంధ్రపత్రికలో వచ్చినదేలో బాక్సు నెం. 933 % ఆంధ్రపత్రిక, విజయవాడ అని ప్రకటించుకొన్న వకటువదారు, యేదేని బ్రాంచి ఆఫీసు చార్జి కొన్న పనివేయుటకు అభింపగలరని యిందు మూలముగా తెలియజేయడమైనది.

పేరుమార్పు ప్రకటన

మిరెడ్డి కుమారుడు, వయస్సు 33 ఏండ్లు, వ్యవసాయవృత్తి, కర్నూలు జిల్లా, నంద్యాల తాలూకా,చేబోలు గ్రామం డోర్‌నెం.2/104 నందు నివసిస్తున్న పత్తి పుల్లారెడ్డి అను నేను నా పేరును యిదిమొదలు పత్తి రాఘవరెడ్డి", అని మార్చుకొని వినియోగించగలనని, యీ ప్రకటనద్వారా సర్వమన్నందికి తెలియపర్చడమైనది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

సవరణ నోటీసు

తే 2—8—65 తేదీ ఆంధ్ర పత్రిక 2 వ పేజీ 2 వ కాలమ్‌లో గిద్దలూరు డివిజన్ జిల్లా రెవిన్యూ అధికారుల పేరుతో ప్రకటింపబడిన టెండరులో నెల్లురుమార్కెట్ పనైనా వేయు 1—8—65 శుక్రవారం అని ప్రకటించ బడ్డది. సరియైనదేమ "27—8—65" శుక్రవారం అని సవరించి చదువుకొనవలెను.

తెల్ల వెంట్రుకలుండవు

పెరగడం మాకు ఇష్టంలేదు. కాని "మా కేశ్ వండర్" ఆయుర్వేదిక్ హెంటెక్ ఆయిల్ తెల్ల వెంట్రుకలను నల్లగా మార్చును. మొదట తెల్లగానివి నల్లగా మార్చి, ఆటుపైన నల్లని వెంట్రుకలే వచ్చును. ఈ ఆయిల్ జ్ఞాపకశక్తి, కంటిచూపునిస్తుంది. లాభంపొందినవారు 1000 పైగా మాకు వ్రాసియున్నారు. లాభం కలుగకపోతే డబ్బు వాపసు. ధర రు 10/-

Punjab Ayurved Bhavan (65)
P. O. Katri Sarai (Gaya)

అమ్మడూ! 20 ఏండ్ల అల్లారుముద్దుగా పెరిగి నిరుడే తేదీన దైవసాన్నిధ్యం చేరుకున్నావు. నీ ఆత్మకు శాంతి కలుగుగాక. ఇట్లు శాశ్వతదుఃఖ సాగరంలో మునిగిన నీతండ్రి సి. వి. యస్. శాస్త్రి, ఢిల్లీ: బంధువులు.

ది షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీసు స్టీల్ స్ట్రీట్ హౌస్, 4 వ ఫ్లోర్, దిన్‌షా వాచోడ్, బొంబాయి-1

మద్రాస్ పోర్టు బ్లాక్ యర్

m v 'అండమాన్'

పై నౌక మద్రాసునుండి పోర్టుబ్లయర్‌కు 14—8—1965 తేదీన బయలుదేరును. నౌకలో ఎక్కు ఏర్పాట్లు J D. 1. నందు ఆ దినం ఉ. 8 గం. లకు ప్రారంభమగును. ఉ. 10 గంటలకు నౌక రేవు వదలును.

ఇతరవివరములు ఏజెంట్లతో సంప్రతించండి.

ఏజెంట్లు :

కే. పి. వి. పేక్ పాష్మర్ అండ్ కో. 41, లంగిచెట్టీవీధి, మద్రాసు—1

ఫోన్ 22761 తంతి SHIPINDIA

రాష్ట్రవార్తలు

ఓదలమ్మ గవళ్ళపాలెం పాఠశాల భవనం

అంబాజీపేట, ఆగస్టు 6: కొత్తపేట పంచాయతీ సమితికి చెందిన, వెలిచేరుగ్రామ శివారు ఓదలమ్మ గవళ్ళపాలెం, పాస్తవ్యులచే రూ 6500 లతో నిర్మించిన పాఠశాల భవనానికి సమితి అధ్యక్షుడు శ్రీ చింతం వెంకట్రామయ్య గత నెం 27 వ తేదీన ప్రారంభోత్సవం చేశారు.

ఈదలమ్మ గవళ్ళపాలెం గ్రామస్థులు, కడు నిరుపేదలయినప్పటికీ యథాశక్తి పాఠశాల భవనాన్ని నిర్మించినందులకు సమితి అధ్యక్షుడు శ్రీ చింతంవెంకట్రామయ్య వారిని అభినందించారు.

ఈ సందర్భంలో జరిగిన సభకు శ్రీ కోడూరి సుబ్బరాయుడు అధ్యక్షత వహించారు. బిల్లా పరిషత్ ఉపాధ్యక్షుడు శ్రీ కందుకూరి సూర్యనారాయణ సమితి సభ్యులు శ్రీ అయ్యగారి సుబ్బారావు, శ్రీపెద్దింటి నరసింహాచార్యులు, విస్తరణ శాఖాధికార్లు శ్రీ కె. కృష్ణమూర్తి, శ్రీ పుల్లయ్య ప్రసంగించారు.

నిడుదవోలు

పి. బి. ఎస్. కళాశాల ప్రధానాధ్యాపకత నదనినుంచి విరమించుకున్న శ్రీ జి. వి. సుబ్బరామయ్యకు పీడ్కోలుచెప్పేందుకు ఇటీవల ఒక సభ ఏర్పాటైంది. గుంటూరు వైద్య కళాశాల ప్రధానాధ్యాపకుడు శ్రీ పి. నరసింహారావు అధ్యక్షత వహించారు. పి. బి. ఎస్. కళాశాల ప్రస్తుత ప్రధానాధ్యాపకుడు శ్రీ జి. క్రీమన్నారాయణ సభికులకు స్వాగతం చెప్పారు. శ్రీ తుమ్మల సీతారామమూర్తి, శ్రీ సుబ్బరామయ్య గుణగణాలను, పాండిత్యాన్ని ప్రశంసిస్తూ మాట్లాడారు. డా. ఎస్.చంద్రన వులి,శ్రీయుతులు ఎ.రమణరావు,లక్ష్మయ్య, కె. సత్యనారాయణ, ఎస్. ఎల్. శాస్త్రి, యు. నాగేశ్వరరావు, టి. సత్యనారాయణ, టి. శ్రీనివాసమూర్తి కూడా ప్రసంగించారు. కళాశాల స్థానికుడు శ్రీ పాములపాటి బుచ్చినాయుడు (శ్రీ సుబ్బరామయ్యతో తమకు గల ఆత్మీయతను వివరించారు. స్వతంత్ర పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎస్. జి. రంగా శ్రీ సుబ్బరామయ్యకు శుభాకాంక్ష సందేశం పంపారు. శ్రీ పి. సాంబశివరావు వందన సమర్పణం చేశారు. శ్రీ సుబ్బరామయ్యకు రజత పాత్ర, దుశ్శాలువ బహూకరించబడాయి.

బందరు హిందూ కాలేజి హైస్కూలు విద్యార్థి సంఘం

హిందూకాలేజీ హయ్యర్ సెకండరీ పాఠశాల విద్యార్థి సంఘానికి, విద్యాశాఖాధికారి శ్రీ పి. వెంకయ్య ఇటీవల ప్రారంభోత్సవం జరిపారు. సభకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఎ. లక్ష్మణస్వామి అధ్యక్షత వహించారు. శ్రీ వెంకయ్య విద్యార్థి సంఘానికి ఉండదగు లక్ష్యాలను వివరించారు. విద్యార్థి సంఘం కార్యదర్శి వి. గోపాల కృష్ణమూర్తి వందన సమర్పణం చేశారు.

వెలిచేరులో గ్రామసహాయక శిక్షణ శిబిరం

అంబాజీపేట, ఆగస్టు 6: వెలిచేరుగ్రామములో గతనెల 27,28,29తేదీలలో గ్రామ సహాయక శిక్షణ శిబిరానికి, సమితి అధ్యక్షులు శ్రీ చింతం వెంకట్రామయ్య ప్రారంభోత్సవం చేశారు.

గ్రామ సహాయకులు, వివిధ రంగములలో నేర్చుకొనవలసిన అంశములు, వారి కర్తవ్యాన్ని గూర్చి, వివిధ శాఖలకు చెందిన విస్తరణ శాఖాధికార్లు ప్రసంగించారు. 45 మంది ఈ శిక్షణలో పాల్గొన్నారు.

గుంటూరు జిల్లా హరికథా గాన పరిషత్

తెనాలి, ఆగస్టు 6: గుంటూరు జిల్లా హరికథాగానకళాపరిషత్ అను పేరుతో ఇటీవల ఒక సంస్థ ప్రారంభింపబడినది. సభకు శ్రీ పాతూరి మధుసూధనరావు అధ్యక్షత వహించారు. జిల్లాలోని పలుచోట్లనుంచి హరికథా గానం చేసేవారంతా సమావేశానికి హాజరయ్యారు. 21 మందితో కార్యవర్గం ఏర్పడినది. అధ్యక్షుడు శ్రీ తెల్లాకుల వెంకటేశ్వర్లు గుప్త, ఉపాధ్యక్షుడు శ్రీ మాలంకుట్ల సదాశివశాస్త్రి భాగవతార్, కార్యదర్శి శ్రీ త్రిపురారిభట్ల శ్రీరామమూర్తి భాగవతార్ సంయుక్త కార్యదర్శి: శ్రీ పోలంరాజు సీతారామయ్య భాగవతార్, కోశాధికారి శ్రీ టి. రామారావు భాగవతార్ మిగతా వారంతా కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోబడిరి. (స్వ. వి.)

తుని

రోటరీక్లబ్ సమావేశం ఈ 3 వ తేదీన శ్రీ పి. నాగేశ్వరరావు అధ్యక్షతను జరిగింది. డా. చల్లా సుబ్బరాయుడు గ్రూప్‌ప్రజెంటేటివ్‌గా నియుక్తులైనందుకు సన్మానం జరిగింది. శ్రీ సుబ్బారాయుడు, తమ తండ్రి గారైన శ్రీ చల్లాజగన్నాథంగారి విరాళం రు. 4800 రోటరీ ఫౌండేషన్‌కు బహూకరించారు. కార్యదర్శి శ్రీ వెంకట్రావు వందన సమర్పణం చేశారు.

—:o:—

ఆంధ్ర ఐ.ఎ ఎస్. ఉద్యోగులు

హైదరాబాద్, ఆగస్టు 9

ఆంధ్రప్రదేశ్‌కుచెందిన 31 మంది ఐ. ఎ. ఎస్., ఐ. పి. ఎస్. ఉద్యోగులు, ఒక ఐ. పి. ఎస్. ఉద్యోగి ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వంలో పనిచేస్తున్నారనీ, ఒక ఐ. ఎ. ఎస్. ఉద్యోగిని జమ్ము, కాశ్మీర్ ప్రభుత్వం క్రింద డిప్యుటేషన్‌లో ఉన్నారనీ, శ్రీ పి. నారాయణరెడ్డి ప్రశ్నకు ముఖ్యమంత్రి బదులు చెప్పారు.

విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుల నామినేషన్ వల్ల అనర్థాలు

శాసనసభలో ప్రతిపక్ష సభ్యుల విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 9 : న్యాయశాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు, శాసన సభలో ఇవాళ ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర, ఉస్మానియా విశ్వవిద్యాలయాల సవరణ బిల్లును ఉభయ సభల పరిశీలన సంఘానికి పంపాలని ప్రతిపాదిస్తూ బిల్లు ఉద్దేశ్యాలను, కారణాలను వివరించారు.

శ్రీ వేములపల్లి శ్రీ కృష్ణ (కమ్యూ) మరుల్లచే విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షులు నియమించబడినంత కాలము వారిని ఎవరూ ఏమీ చేయలేరని, అది ఎన్నిక ద్వారా జరిగితే తప్ప విశ్వవిద్యాలయాల వ్యవహారాలు బాగు పడేస్థితి లేదనీ అన్నారు. సెనెట్ నుంచి ఉపాధ్యక్షులు ఎన్నికోబడాలని సూచించారు. నిబంధనలన్నీ ప్రజాస్వామ్య విరుద్ధంగా ఉన్నాయని విమర్శించారు.

శ్రీ అత్తలూరి నరేశ్వరరావు (కమ్యూ) సెనెట్ నుంచి విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులను ఎన్నుకోవాలన్నారు. సెనెట్ సభ్యుల సంఖ్య 120 నుంచి తగ్గించాలనీ, విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుని లక్ష్యత బాగా చూడాలనీ అన్నారు. శ్రీ పుల్లారెడ్డి నరిపాలనా దక్షుడు గావచ్చునేమోగాని, వ్యవసాయ విద్యాలయ ఉపాధ్యక్షుడు కావడానికి వారి విద్యాసుభవం ఏమిటని అడిగారు. దానము లిచ్చినవారికి ప్రాతినిధ్యం అవసరమనీ, శాసన సభ్యులకు ప్రాతినిధ్యం పెంచాలనీ కోరారు.

శ్రీ పి. రాజగోపాల నాయుడు (స్వతంత్ర పార్టీ) ప్రభుత్వ విద్య విధానానికి ఒక స్థిరత్వము లేదని, పూటకో మార్పులు కూడదనీ అన్నారు.

ఒక కాంగ్రెస్ సభ్యుడు మాట్లేకూడదా అని అడిగారు. గౌరవ సభ్యుడు మొఘల్ దర్బార్‌లో ఉన్నట్లున్నదనీ, రోజూ ఒక మార్పు కూడదనే, తను తాత్పర్యమనీ, శ్రీ నాయుడు చెప్పారు. అధికారం లేని చోట అధికారం పెట్టుకోవడానికి ఈ సవరణ బిల్లు వచ్చిందన్నారు. ఉపాధ్యక్షుని ప్రభుత్వము నియమించే పద్ధతి కూడదని తెలిపారు. విశ్వవిద్యాలయాలకు స్వతంత్ర ప్రతిపత్తి ఇవ్వదలుచుకుంటే సామినేషన్ పద్ధతి ఎందుకు అని ప్రశ్నించారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (స్వతం) విద్యా మంత్రి గాని, వారి తరపున ఉన్న మంత్రి గాని ఉన్నప్పుడు తాము మాట్లాడుతామని, లేకపోతే మాట్లాడమని చెప్పారు. ఏ మంత్రి అయినా కూర్చుని వ్రాసి ఇస్తే చదువుతనీ, ఆ మంత్రి ఉంటేనే మాట్లాడతాను లేకపోతే మాట్లాడను అనటం మంచిది కాదని ఉపాధ్యక్షులు తెలిపారు.

శ్రీ గోపాలకృష్ణయ్య వారిద్దరు లేనప్పుడు మాట్లాడుతాను అన్నారు. మంత్రుల స్థానంలో కూర్చున్న శ్రీ లక్ష్మీ నరసయ్య అట్లా ప్రతి సభ్యుడూ చెబితే కార్యక్రమం నడవదు అన్నారు. ప్రభుత్వం చేసినది సబబు అని అనము గాని ఫలానా వారు ఉంటేనే గాని మాట్లాడము అనడం సబబుగాదని, వారిద్దరూ సభా కార్యక్రమ నిర్ణయం సమావేశానికి వెళ్లారని, ఉపాధ్యక్షులు తెలిపారు.

వారిద్దరూ లేనప్పుడు మాట్లాడితే సమాధానం చెప్పేవారు ఉండరని గోపాలకృష్ణయ్య చెప్పారు. అయితే ఇవ మాట్లాడే అవకాశం వారికి ఉండదని ఉపాధ్యక్షులు చెప్పగా శ్రీ భాట్టం శ్రీరామమూర్తి (కాం) అది బాగా లేదన్నారు.

ఇది ఒక సంప్రదాయం క్రింద చెయ్యకపోతే వారికి అవకాశం యిచ్చే విషయం పరిశీలిస్తామని ఉపాధ్యక్షులు తెలిపారు.

శ్రీ బి. శ్రీ రామమూర్తి (కాం) ఉపాధ్యక్షులు నామినేషన్ వలన విశ్వ విద్యాలయాల ఆటానమీకేమీ భంగం కలదని అన్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (ఇండి) ఉన్నత విద్యలో ప్రభుత్వం ప్రణాళికా లక్ష్యాన్ని సాధించలేదని అన్నారు. రాష్ట్రపతి సూచించిన ప్రకారం గానీ, మంత్రి వర్గం అభిప్రాయం ప్రకారం గానీ గవర్నర్ ప్రవర్తించ వలసి ఉంటుందనీ, దీని వలన గవర్నర్ ఉపాధ్యక్షులను నియమించడంలో స్వేచ్ఛ లేదనీ అన్నారు. ఈ సవరణ బిల్లు వలన విశ్వవిద్యాలయాల అధికారులను ప్రభుత్వమే తీసుకుని వారి స్వేచ్ఛా పరిపాలనను అరికట్ట చూస్తున్నట్లు తోస్తున్నదని విమర్శించారు.

విద్యా విధానంలో మాత్రం చెప్పుకోదగిన మార్పులు ఈ బిల్లు వలన రావని, ఆయన అన్నారు. సెనెట్ సమావేశాలలో విద్యా శాఖ కార్యదర్శి డైరెక్టర్ స్వయంగా పాల్గొన వలెనని, తమ ప్రతి ధులను పంపే విధానం అనుసరించ వద్దనీ కోరారు. విశ్వ విద్యాలయాలు సక్రమంగా పని చెయ్యడానికి ఒక ఫెడరల్ విశ్వవిద్యాలయాన్ని స్థాపించి రాష్ట్రంలో ఉన్న విశ్వవిద్యాలయాలపై పరిపాలనాధికారాన్ని ఇవ్వాలని కోరారు.

శ్రీ కె. రాజమల్లు (కాం) మూడు బిల్లులను ఒకే చట్టంగా రూపొందించాలని అన్నారు. నామినేషన్ విధానాన్ని ఆయన సమర్థించారు. ఎన్నిక పద్ధతిని ప్రవేశపెట్టినట్లయితే విశ్వవిద్యాలయాలు రాజకీయ కేంద్రాలుగా మారే ప్రమాదం ఉన్నదని ఆయన అన్నారు. విద్యార్థులు చెడు మార్గాలను త్రొక్కడానికి ఉపాధ్యాయుల రాజకీయాలే కారణమని విమర్శించారు.

శ్రీ పూల సుబ్బయ్య (కమ్యూ) ఈ బిల్లు వలన విశ్వ విద్యాలయాల ఉపాధ్యక్షుల నియామకం ప్రభుత్వ పక్షానికి అనుకూలంగా ఉంటుందనీ, సెనేట్, సిండికేట్‌లలో కూడా అధికార పక్షానికి అనుకూలురే ఉంటారనీ విమర్శించారు. అందువలన బిల్లులో ఉన్న అంశాలపై పునరాలోచన జరపాలని ఆయన కోరారు.

శ్రీ కె. లక్ష్మీ నరసింహారావు (కాం) అరుళ్‌వామ్కు 7. 00 తుదిప్పాడల్‌గల్

శ్రీ కామరాజ్ రష్యా యాత్ర

కాంగ్రెస్ అధ్యక్షునితో రోడియినోవ్ చర్చలు

న్యూఢిల్లీ, ఆగస్టు 9: సోవియట్ దౌత్య ప్రతినిధి శ్రీ లక్షీ రోడియినోవ్ నిన్న కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కామరాజను కలుసుకున్నారు.

సోవియట్ ప్రభుత్వఆహ్వానంపై రష్యాలో శ్రీ కామరాజ పర్యటనాపరాశాలను గురించి వీరు చర్చించినట్లు తెలుస్తోంది.

దేశంలో కాంగ్రెసు సంస్థాగత ఎన్నికలు పూర్తయిలేగాని, రష్యాను సందర్శించజాలనని శ్రీ కామరాజు సెలవిచ్చారు.

బందరునుండి ఎగుమతులు

జిల్లా వాణిజ్య మండలి తీర్మానం

బందరు, ఆగస్టు 9: "బందరు రేవు నుండి భువదరాయి ఎగుమతులు యథావిధిగా సాగేందుకు విధించిన పరుగు ప్రకారం రోజుకు 1200 టన్నుల ఎగుమతి చేయాలన్నందున ఈ పథంగా ఎగుమతికి ముందుగా 'బారు' వెడల్పు చేయటం జరగాలని, ఈ దేవులో ఏర్పాటైన రష్యన్ డ్రిడ్జరు ఒక్క కాలువలోని మట్టిని మాత్రమే త్రవ్వకం చేస్తున్నదని, అందుచేత 'బారు' వెడల్పు చేయటం ప్రధానంగా జరిపించాలని, ఆ విధంగా చేసినట్లయితే ఎగుమతి వేగంగా జరిగే అవకాశం ఉంటుందని బారు వెడల్పుకు పని జరిపించమని ప్రభుత్వాన్ని కోరుతూ కృష్ణాజిల్లా వాణిజ్యమండలి శ్రీ వడ్డి రంగారావు అధ్యక్షతను సమావేశమయి తీర్మానించింది.

ఇక్కడి చిలకల పూడిలో బంగారు కవరింగ్ నగలు తయారు చేసే విదేశాలకు ఎగుమతి చేసే సంస్థలు అనేకం ఉన్నాయని, ఈ సంస్థలకు 5 హార్స్ పవరు యంత్రాలు ఏర్పాటుకు ఇండస్ట్రియల్ కరెంటు సరఫరాచేయాలని, ఈ ప్రాంతం పారిశ్రామిక ప్రాంతంగా కూడా గుర్తించాలని ప్రజారోగ్య శాఖను కోరారు.

బందరునుండి టెలిఫోను లైన్సు ఏ నాడు సక్రమంగా పనిచేయుటం లేదని, ఇటీవల పోస్టుమాస్టరు జనరల్‌తో చర్చించగా వెంటనే మార్పులు జరిపించగలమని హామీ ఇచ్చినా యింకా వీరి హామీ ఆచరణలో రావాలనున, వెంటనే లైన్సు సక్రమంగా పని చేయునట్లు చూడవలసినదిగా శాఖ అధికారులను కోరుతూ తీర్మానించారు. (స్వ. వి.)

1969 లో ఘాలిబ్ స్మారకోత్సవాలు

హైదరాబాద్, ఆగస్టు 9 : ఉర్దూ కవి మీర్జాఘాలిబ్ స్మృత్యర్థం 1969లో ఉత్సవాలు జరపడానికి కేంద్ర సాహిత్య అకాడమీ పథకాన్ని వేస్తోంది.

లమికంలో ప్రసిద్ధి చెందిన 'కులిల్' గ్రంథం యొక్క ఉర్దూ అనువాదాన్ని విడుదల చేసే సందర్భంలో జరిగినసభకు శ్రీ బి. గోపాలరెడ్డి అధ్యక్షత వహిస్తూ ఘాలిబ్ రచనలను ఈ ఉత్సవాల సందర్భంలో వివిధ భాషలలోకి తర్జుమా చేయడానికి ఏర్పాట్లు జరగాలని చెప్పారు.

* * ఆకాశవాణి * *

[తెలుగులో వార్తలు :
ఉ॥ 7; మ॥ 1.50; సా॥ 7.
సంస్కృతంలో వార్తలు: ఉ॥8; మ॥ 1.30; సా॥ 6; రా॥ 9.]

గురువారం: ఆగస్టు 12

హైదరాబాద్ -ఎ
405.4 మీ

ఉ : 6. 30 సుప్రభాతం 6. 45 భక్తి రంజని 6. 55 సూక్తిముక్తావళి 7. 15 సంకీర్తనం 7. 30 జె. ఆంజనేయులు : వీణ 7. 45 సంగీతభక్తి 8. 15 విజయవాడవారి.

మ : 12. 30 కార్మికుల కార్యక్రమము 1. 00 స్త్రీలకు 1. 30 చిత్రసీమ 2. 00 సుగం సంగీత్ 2. 20 రవి శంకర్

సా : 6. 00 స్థానిక ప్రకటనలు 6. 05 ప్రాంతీయ వార్తలు 6. 15 ప్రస్తుతాంశం 6. 20 బి వరి 7. 45 రాగం, తానం, పల్లవి 8. 45 వాద్యత్రయము 9. 30 అఖిలభారత రూపక కార్యక్రమము 10. 00 ఖయాల్ 10. 35 ప్రసారసమాప్తి.

కడప : 265.5 మీ
విశాఖపట్నం : 322.6 మీ
సా : 6. 00 నుండి రా : 9. 30 వరకు

హైదరాబాద్ -బి
89.42 మీ

ఉ : 6. 30 ఎ వరి 8. 00 ఎ వరి
మ : 12. 30 ఎ వరి 1. 00 జె. ఆంజనేయులు : వీణ

సా : 6. 00 ఎ వరి 6. 20 గ్రామస్థుల కార్యక్రమము 7. 15 గ్రామస్థుల కార్యక్రమము 7. 30 ప్రసంగం 7. 45 ఎ వరి 8. 30 నేతి శ్రీరామశర్మ 10. 30 ఎ వరి 10. 35 ప్రసార సమాప్తి.

విజయవాడ
357.1 మీ

ఉ : 6. 30 శుభోదయం 6. 45 భక్తి రంజని 6. 55 సూక్తిముక్తావళి 7. 15 చతురంగం 7. 30 ఎస్. గోపాలరత్నం 8. 15 ప్రాంజలి 8. 30 డి. రామారావు: వేణువు

మ : 12. 30 కార్మికుల కార్యక్రమము 1. 00 డి. రామారావు: వేణువు 1. 30 లలిత సంగీతం

సా : 6. 00 స్థానిక ప్రకటనలు 6. 05 ప్రాంతీయవార్తలు 6. 15 ప్రస్తుతాంశం 6. 20 గ్రామస్థుల కార్యక్రమము 7. 15 గ్రామస్థుల కార్యక్రమము 7. 30 ఫిల్మ్ సంగీతం 7. 45 రాగం, తానం, పల్లవి 8. 45 లలిత సంగీతం 9. 30 అఖిలభారత రూపక కార్యక్రమము 10. 00 పాటలు 10. 15 ఎస్. గోపాలరత్నం 10. 35 ప్రసారసమాప్తి.

మద్రాస్-ఎ
416.7 మీ

ఉ : 6. 45 మంగళగానం 6. 55 సుప్రభాతం 6. 45 భక్తి రంజని 7. 00 తుదిప్పాడల్‌గల్ 8. 00 శుభోదయం

మ : 1. 00 మహిళామండలి 1. 30 గానమంజరి.

సా : 5. 30 ఎ. సుందరేశన్ 6. 05 ప్రాంతీయసెయిదిగల్ 6. 15 సెయిది కురిప్పుగల్ 6. 20 గ్రామస్థులకు 8. 05 గీతమంజరి 9. 30 అఖిలభారత రూపక కార్యక్రమము 10. 00 సంగీతామృతం 10. 30 ప్రసారసమాప్తి.

మద్రాస్-బి
211.3 మీ

ఉ : 6. 45 ఎ వరి 7. 15 సంగీత మంజరి.

మ : 12. 00 కార్మికుల కార్యక్రమము 1. 00 ఎస్. భవాని 1. 40 గీతమంజరి 2. 00 మధురగీతం.

సా : 6. 05 ఎ వరి 6. 20 స్థానిక ప్రకటనలు 7. 15 వీణ, క్లారినెట్ 7. 30 ఎస్. భవాని 7. 45 రాగం, తానం, పల్లవి 8. 20 శ్రోతలు కోరిన పాటలు 9. 30 అఖిలభారత రూపక కార్యక్రమము 10. 00 ఎ వరి 10. 35 ప్రసారసమాప్తి.

'కచ్ మాదిరిగానే కాశ్మీర్ వ్యవహారం తేల్చుకోవాలి'

పాక్ విదేశాంగమంత్రి భుట్టో ధర్మపన్నాలు

కరాచీ, ఆగస్టు 10: భారత్, పాకిస్తాన్‌ల సంబంధాలు విషమించడానికి కారణమవుతున్న కాశ్మీర్, తదితర సమస్యలపై భారత్ తన వాగ్దానాలను అమలు జరపాలని, ఇదిఢిల్లీ శ్రేయస్సు దృష్ట్యానే అవసరమని పాక్ విదేశాంగ మంత్రి శ్రీ జడ్. ఎ. భుట్టో నిన్న పేర్కొన్నారు.

శ్రీ భుట్టో ఢాకాలో విలేకరులతో మాట్లాడుతూ భారతీయ నాయకులు అఖిలపక్షంలో పక్షంలో భారత, పాకిస్తాన్‌ల మధ్యగల అన్ని వివాదాలను శాంతియుతంగా పరిష్కరించుకొనగలమని అన్నారు.

ముప్పుద్భావాన్ని, చిత్త శుద్ధిని ప్రదర్శించినట్లయితే వివాదాలను ఉభయ పక్షాలకు సంతృప్తికరంగా పరిష్కరించుకొనగలమన్న విషయం కచ్ దాడుల ఒప్పందంవల్ల నిరూపితమైనదని ఆయన చెప్పారు.

ఉభయ దేశాలమధ్య గల బేధాభిప్రాయాలను తగ్గించడంకోసం, ముస్లింలను పెద్ద ఎత్తున గెంటివేయడాన్ని భారత్ విరమించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

పశ్చిమబెంగాల్‌లో ఫరక్కా నదిపై బరాజును నిర్మించడం పట్ల పాకిస్తాన్, భారత ప్రభుత్వానికి తీవ్రమైన ఆక్షేపణను తెలిపినదని ఆయన అన్నారు.

పొరుగు రాజ్యాలకు నష్టం కలిగే విధంగా భారత్, ప్రాజెక్టులను నిర్మించరాదని ఆయన చైనా, సోవియట్ యూనియన్‌లతో మైత్రిని కొనసాగించాలన్న కృతనిశ్చయంతో పాకిస్తాన్ ఉన్నదని ఆయన అన్నారు.

చైనాతో తమకు గల సంబంధాలు, ప్రపంచ శాంతి పరిరక్షణ దృష్ట్యా ప్రయోజనదాయకమైనవని, చైనా, అమెరికా రెండింటితో మైత్రిని నెరపుతున్న తమ దేశం పాత్రను అమెరికా ఒకనాటికి అభినందించకపోదని ఆయన పేర్కొన్నారు.

అక్రమంగా వచ్చిన పాకిస్తానీల నుంచి చైనా సిగరెట్ల స్వాధీనం

శ్రీనగర్, ఆగస్టు 9 : కాశ్మీర్‌లోకి లక్షమంగా ప్రవేశించిన పాకిస్తానీయుల నుంచి స్వాధీనం చేసుకున్న వస్తువులలో చైనాలో తయారైన సిగరెట్లు కూడా వున్నాయి.

నేడిక్కడ యువజనసభ రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సయ్యద్ మీర్‌ఖాసిం ఈ విషయాన్ని వెల్లడిస్తూ, కాశ్మీర్‌లో పెక్కుమంది అక్రమంగా ప్రవేశించిన పాకిస్తానీయులను పట్టుకొనడం జరిగిందని, వారి నుంచి స్వాధీనం చేసుకున్న వస్తువులలో చైనాలో తయారైన సిగరెట్లు, పాకిస్తాన్ గుర్తులగల ఆయుధాలు, మందుగుండు సామాగ్రి కలవని చెప్పారు.

కరియప్ప వ్యాసంపై తర్జన భర్జనలు

హక్కుల తీర్మానంపై సభాపతి నిర్ణయం గురువారానికి వాయిదా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, ఆగస్టు 10

ఆంగ్ల దినపత్రికలో ప్రచురితమైన జనరల్ కె. ఎం. కరియప్ప వ్యాసం సభాగౌరవానికి భంగకరంగా వున్నదని ప్రతిపక్ష నాయకునితోసహా 13 మంది ప్రతిపక్ష సభ్యులు ప్రవేశపెట్టిన సభాహక్కుల తీర్మానంపై సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి తమ నిర్ణయాన్ని గురువారంనాడు ప్రకటిస్తామని నేడు రాష్ట్ర శాసన సభలో తెలియజేశారు

సభాపతి ప్రకటనను గురించి సభలో ఈ అంశంపై గంటసేపు తీవ్రమైన వాదన జరిగింది. సభ్యులు ప్రతిపక్ష సభ్యులు పూర్వం జరిగిన కొన్ని ఇటువంటి సందర్భాలను ఉదహరించి తమ తీర్మానాన్ని హక్కుల సంఘానికి నివేదించాలనిగట్టిగా వాదించారు.

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఈ సమస్యపై తన అభిప్రాయాన్ని వెల్లడిస్తూ, తాను వ్రాసిన వ్యాసంవల్ల జనరల్ కరియప్ప లేదా పార్టీ ప్రపంచంలో లచ్చి వస్తువులపై విరక్తి వెంచినట్లు తోస్తున్నదని అన్నారు. అయినప్పటికీ, జనరల్ కరియప్ప లేక వ్యాసంలో కొన్ని భాగాలను వదిలివేసి వుండవలసినదని ముఖ్యమంత్రి అన్నారు. దేశంలో వున్న సాధారణ పరిస్థితులపై తన అభిప్రాయాన్ని వెల్లడించివున్నప్పటికీ, శాసన సభను గురించి ప్రస్తావించకుండావుంటే — బాగుండేదని ఆయన అన్నారు.

ఏవైనప్పటికీ అటువంటి ప్రకటనలకు ప్రాముఖ్యత విస్తరించిన త్రోసివేస్తే సభకే గౌరవమని తాను అభిప్రాయపడుతున్నామని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు. శ్రీ మత్తయ్యేసు సందర్భంలోనూ, మరికొన్ని ఇతర సందర్భాలలోనూ కామన్స్‌సభలో లక్ష్య పెట్టలేదని, ఆవిధంగా చేస్తేసభకు గౌరవమని వారు భావించారనీ ముఖ్యమంత్రి పేర్కొన్నారు. జనరల్ కరియప్ప ఉద్దేశ పూర్వకంగా దూషణ చేసినట్లు తమకు తోచడంలేదని, ఆయన అన్నారు. కరియప్ప వ్రాసిన వ్యాసంలో కొన్నిభాగాలను పేర్కొని, ముఖ్యంగా రాష్ట్రపతి పరిపాలన అన్న అంశాన్ని ప్రస్తావించి "రచయిత దారి తప్పినట్లుగా కనిపిస్తుంది" అని ముఖ్యమంత్రి అన్నారు.

రచయిత ఎదుటవారిని కించపరచేభాషలో వ్యాసాన్ని వ్రాయడం విచారకరమని ఆయన అన్నారు. అయితే, ఈ సమస్యపై జరిగిన చర్చ అయినా ఆయనను సరియైనమార్గానికి తీసుకొనిరాగలదని తాను భావిస్తున్నానని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. తనఆధారాలు వున్నాయని విశ్వసించగ

కాశ్మీర్ పరిస్థితిపై కేంద్ర మంత్రివర్గ సంఘం పరిశీలన

(1 వ పేజీ తరువాయి)

వున, 1000 నుంచి 1200 వంతి దాకా సాయుధులు అక్రమ ప్రవేశం చేశారని అధికారులు అంచనా వేశారు.

ఈ సాయుధ బృందము ప్రవేశదారులు ఒక చోట శ్రీనగర్‌కు 22 మైళ్ల దూరంలోకి వారబడి వచ్చి, బాడ్‌గామ్ గ్రామంలో రెండు హైమ్యాక్సిళ్లకు నిప్పు పెట్టారు. ఈ ప్రాంతం యుద్ధ విరమణ రేఖకు 42 మైళ్ల దూరంలో ఉంది.

స్థానికులు యీ పాటశాలల మంట ఆర్పడానికి యత్నం చేస్తూండగా వారిపై యీ సాయుధ పాకిస్తానీలు తుపాకులు పేల్చారు.

"ముఖ్యంగా నిప్పు రెండు చోట్ల మన సేనలు ముఖాముఖిగా యీ సాయుధమూకలతో సంఘర్షణ పడ్డారు. ఒకటి కార్గిల్ రంగంలోను, మరొకటి జాఉరియన్ వద్ద, ఆరిగాయి. తతిమ్మా దుండగీడు చర్యలన్నీ విధ్వంసక విద్రోహక చర్యలను చేయవూనుకుని, దెబ్బ తీసి పారిపోవాలనే లక్ష్యంతోనే జరిగాయి.

గత 2, 24 గంటల కాలంలోను, యీ సాయుధ మూకలు, బాడ్గామ్‌లో లాగే మరోచోట, శ్రీనగర్‌కు నైరుతిగా, ఒక వంతెనను ధ్వంసం చేయాలని చూశాయి. స్థానిక పోలీసుస్టేషన్ మీద కాల్పులు జరిపారు.

ప్రతినిధి యిలా అన్నారు. ఛాంబ్ రంగం పూంచ్ రంగంలోను యీ 'సయ్య' మొదలు జరిగాయి. పోతే శ్రీనగర్‌కు 5 మైళ్ల దూరంలోగల ఒక గ్రిడ్డుకి ఒక మూక కొంత నష్టం కలిగించారు. శ్రీనగర్‌కు 15 మైళ్ల దూరంలో గల మరో పోలీస్‌స్టేషన్‌మీద దాడి జరిపారు. స్థైర్యం పీఠికై గాలిస్తున్నది.

ఈ సాయుధ సంఘర్షణలను యెదుర్కొనడంలో భారత సేనలకు, జమ్మూ—కాశ్మీర్ ప్రజలు ఎంతో సహకరిస్తున్నారు.

చౌధరీ మహమ్మద్, మొహియుద్దీన్ కరా వర్గానికి చెందిన వారుకూడా, ఈ విద్రోహక కాండలను సానుభూతి యివ్వడంలేదు అని ప్రతినిధి పేర్కొన్నారు.

యుద్ధ విరమణ రేఖకు వెంబడి, భారత సేనలు యీ అక్రమణలు పరికట్టే విధంగా విధ్వంసం చేయబడ్డారు.

"పాకిస్తాన్ అక్రమిత కాశ్మీర్ నుంచి వారి ఎత్తువ, యీ సాయుధ అక్రమ ప్రవేశం జరుగుతున్నది. వీరి వద్ద పాక్ తుపాకులు ఉంటున్నాయి" అని గట్టి అధికారులు భారత్ పాకిస్తాన్ ప్రభుత్వానికి అంచనా వేశారు. కరాచీలోని భారత హైకమీషనరేటు యిందుకుగాను అదేశించారు. పాకిస్తాన్ హైకమీషనర్ స్థానాన్ని డిప్యూటీ హైకమీషనర్‌కు ఢిల్లీలో విదేశాంగ కార్యదర్శి ఎదురుగా పిలిచి అందజేశారు. మరి పరిణామాలు కూడా యీ తీవ్ర పరిణామాలు అందజేయు బడ్డాయి.

ఖైదీలు చెప్పిన వివరాలు

ఖైదీలుగా పట్టుబడిన యీ సాయుధ మూకలు చెప్పడాన్ని బట్టి యీ దిగువ వివరాలు తెలుస్తున్నట్లు భారత ప్రతినిధి వివరించారు. వారి వద్ద గల ఆయుధాల ద్వారా కూడా పై విషయాలే స్పష్టం అవుతున్నాయి.

భారత సేనల అక్కడ్నుంచి పరిపాలనపై కేంద్రీకరింపజేసి, అక్రమ ప్రవేశాలను విద్రోహ కాండలను ఎదుర్కొనే వీలు కలుగుతుంది. అవకాశాన్ని కల్పించడం పాకిస్తాన్ ఉద్దేశ్యం.

ఈ సాయుధ విద్రోహక కాండలన్నీ కాశ్మీర్ ప్రజల మద్దతు వేయకుండా ఆపడమే ప్రధాన లక్ష్యం అనే ప్రతినిధి పేర్కొన్నారు.

యుద్ధ విరమణ రేఖ వెంబడి, భారత సేనలు యీ అక్రమణలు పరికట్టే విధంగా విధ్వంసాలు చేయబడ్డారు.

"పాకిస్తాన్ అక్రమిత కాశ్మీర్ నుంచి వారి ఎత్తువ, యీ సాయుధ అక్రమ ప్రవేశం జరుగుతున్నది. వీరి వద్ద పాక్ తుపాకులు ఉంటున్నాయి" అని గట్టి అధికారులు భారత్ పాకిస్తాన్ ప్రభుత్వానికి అంచనా వేశారు. కరాచీలోని భారత హైకమీషనరేటు యిందుకుగాను అదేశించారు. పాకిస్తాన్ హైకమీషనర్ స్థానాన్ని డిప్యూటీ హైకమీషనర్‌కు ఢిల్లీలో విదేశాంగ కార్యదర్శి ఎదురుగా పిలిచి అందజేశారు. మరి పరిణామాలు కూడా యీ తీవ్ర పరిణామాలు అందజేయు బడ్డాయి.

"ముఖ్యంగా నిప్పు రెండు చోట్ల మన సేనలు ముఖాముఖిగా యీ సాయుధమూకలతో సంఘర్షణ పడ్డారు. ఒకటి కార్గిల్ రంగంలోను, మరొకటి జాఉరియన్ వద్ద, ఆరిగాయి. తతిమ్మా దుండగీడు చర్యలన్నీ విధ్వంసక విద్రోహక చర్యలను చేయవూనుకుని, దెబ్బ తీసి పారిపోవాలనే లక్ష్యంతోనే జరిగాయి.

గత 2, 24 గంటల కాలంలోను, యీ సాయుధ మూకలు, బాడ్గామ్‌లో లాగే మరోచోట, శ్రీనగర్‌కు నైరుతిగా, ఒక వంతెనను ధ్వంసం చేయాలని చూశాయి. స్థానిక పోలీసుస్టేషన్ మీద కాల్పులు జరిపారు.

ప్రతినిధి యిలా అన్నారు. ఛాంబ్ రంగం పూంచ్ రంగంలోను యీ 'సయ్య' మొదలు జరిగాయి. పోతే శ్రీనగర్‌కు 5 మైళ్ల దూరంలోగల ఒక గ్రిడ్డుకి ఒక మూక కొంత నష్టం కలిగించారు. శ్రీనగర్‌కు 15 మైళ్ల దూరంలో గల మరో పోలీస్‌స్టేషన్‌మీద దాడి జరిపారు. స్థైర్యం పీఠికై గాలిస్తున్నది.

ఈ సాయుధ సంఘర్షణలను యెదుర్కొనడంలో భారత సేనలకు, జమ్మూ—కాశ్మీర్ ప్రజలు ఎంతో సహకరిస్తున్నారు.

చౌధరీ మహమ్మద్, మొహియుద్దీన్ కరా వర్గానికి చెందిన వారుకూడా, ఈ విద్రోహక కాండలను సానుభూతి యివ్వడంలేదు అని ప్రతినిధి పేర్కొన్నారు.

యుద్ధ విరమణ రేఖ వెంబడి, భారత సేనలు యీ అక్రమణలు పరికట్టే విధంగా విధ్వంసాలు చేయబడ్డారు.

"పాకిస్తాన్ అక్రమిత కాశ్మీర్ నుంచి వారి ఎత్తువ, యీ సాయుధ అక్రమ ప్రవేశం జరుగుతున్నది. వీరి వద్ద పాక్ తుపాకులు ఉంటున్నాయి" అని గట్టి అధికారులు భారత్ పాకిస్తాన్ ప్రభుత్వానికి అంచనా వేశారు. కరాచీలోని భారత హైకమీషనరేటు యిందుకుగాను అదేశించారు. పాకిస్తాన్ హైకమీషనర్ స్థానాన్ని డిప్యూటీ హైకమీషనర్‌కు ఢిల్లీలో విదేశాంగ కార్యదర్శి ఎదురుగా పిలిచి అందజేశారు. మరి పరిణామాలు కూడా యీ తీవ్ర పరిణామాలు అందజేయు బడ్డాయి.

గెరిల్లాపలె పోరు

ఆల్జీరియా మాదిరి గెరిల్లా యుద్ధరీతులతో కాశ్మీర్ రంగంలో విరుచుకుపడు అధికారికే ఆయూబ్‌ఖాన్ ఖుట్వాలో జరిపిన పాకిస్తాన్ వారతమలు చెబుతూ వచ్చారు.

అయితే యీ విద్రోహక విధ్వంసకాండల్ని మైన అక్రమ ప్రవేశాలు అవేవని భావించాలని, ప్రతినిధి పేర్కొన్నారు.

అంతేకాదు పరిహద్దుల ప్రశాంతతను పమితి సైనిక పరిశీలనలు చేసిన ప్రతిపాదనను ప్రదర్శనాయం పాకిస్తాన్ తిరస్కరించినట్లు కూడా ఆ ప్రతినిధి వెల్లడి చేశారు.

పరిహద్దుల కూడా బుబూరాలు పేరు చేసే సాయుధ పోరులను అదను చేయాలని భారత్ చేసిన పెద్దమనిషి ఆయూ ప్రతిపాదనను గత మార్చి—ఏప్రిల్‌లో పాకిస్తాన్ ప్రభుత్వం నిరాకరించింది. అందుకు కారణం ఛార్జులు పెట్టబడ్డ అక్రమ ప్రవేశాలు. విద్రోహక బృందాలే."

భారత్ హెచ్చరిక

భారత్ పాకిస్తాన్ యీ రెండు దేశాల నుంచి అని పిలుస్తున్న భారీ తాయ్రపు అక్రమ ప్రవేశాలు, ఒక్క లుగ్గ పదుగుర్ని ఉద్దేశించి ఉల్లంఘించడమే గాక అన్ని రకాల అంతర్జాతీయ నైతిక న్యాయ మార్గాలను త్రోసి రాజనడమని హెచ్చరించింది.

"అక్రమంగా దాటుతున్న మూకలను పట్టుకోడం చలువుగా పనిచేస్తున్నది." నేడు ప్రకటనలు విడుదల అయినవి.

"నిన్నటి పార్లమెంటు సమావేశాలు విజయవంతమైనవి."

నిన్నటి సంఘటనలు పరిణామాలు ఆ ప్రతినిధి ఇలా ఇలా చెప్పారు:

నిన్న "ఆజాద్ కాశ్మీర్" ప్రాంతంలో మన సేనలు పాక్ మూకతో సంఘర్షణ సమర్థ్య వచ్చినందున 'అజాద్—కాశ్మీర్' సేన అవలడే దాని అధికారి ఒకరు, మరో పాక్ అధికారి మరణించారు, మరో అధికారి పట్టుబడ్డాడు. ఈ మూకా బల సంపన్నతను గురించి అతను కొంత వివరం ఇచ్చాడు తెలుస్తోంది.

మరోయిద్దరు అధికార్ల పట్టివేత

ఇద్దరు పాకిస్తానీ అధికార్లను, మరో నాలుగు సైనిక బృందాలను. కొందరు సాయుధ బృందాలను విన్న మన సేనలు పట్టుకున్నాయి. వారివద్ద నుంచి లేక మెషీన్‌గన్‌లు, ప్రేలుడు పదార్థాలు, 80 మిల్లిమీటర్ల రాకెట్‌లు, పెద్ద ఎత్తున మందుగుండు సామగ్రి కూడా స్వాధీనం కున్నారు.

కార్గిల్ రంగంలో ఈ విద్రోహక మూకలు రెండు వంతెనలను ధ్వంసం చేయాలని చూశారు. స్థానిక వాసుల, పర్యవేక్షణం అందించినందువల్ల మన సైనికులు అక్కడకు హుటాహుటి వెళ్లారు.

అప్పటికి దుండగీండ్రు పారిపోయారు. ఒక వంతెనకు మాత్రం కొంచెం నష్టం కలిగించ గలిగారు.

నేడు రెండవ పర్యాయం, కేంద్ర మంత్రి వర్గ అత్యవసర సంఘం సమావేశమై కాశ్మీర్ వ్యవహారం స్థితిగతులు సమీక్ష చేసిన తర్వాతనే యీ ప్రతినిధి పత్రికా విలేకరులకు యీ విషయాలు తెలిపారు. అయన ఇలా అన్నారు:

"ఆగస్టు 5వ తేదీ నుంచి, అక్రమ ప్రవేశాలు, విద్రోహ కాండలు యెక్కువయ్యాయి.

ముందుగా సంతేలించుకున్న ప్రాంతాలలో యీ మూటాలు, 50 మంది నుంచి 100 మంది దాకా గుమికూడి యీ దారుణాలకు విధ్వంసక కాండలకు అక్రమ ప్రవేశానికి పూనుకుంటున్నారు. వీరిలో అధికారులు, నాయకులు, ఇతర శ్రేణి ఉద్యోగులు చొప్పున ఒక ప్రత్యేక దళానికి కావల్సిన అన్ని హంగులూ ఉంటాయి. వీరు పూర్తిగా తర్ఫీదు పొందినవారు. సాయుధులు. వైద్య పరికరాలు, మందుగుండు, ఆహార పదార్థాలు గలవారు.

వారివద్ద కరపత్రాలు, పండిన పదార్థాలు స్థైర్యం ఉన్నాయి.

వారి పథకం, వంతెనలు పగులగొట్టడం ముఖ్యమయిన కేంద్రాలను, భవనాలను పగుల గొట్టడం, అల్లర్లు రేకెత్తించడం అని స్పష్టం అవుతున్నది.

కుప్వారా, కెరన్, గుల్‌మార్గ్ ముప్పుగు కాశ్మీర్ రంగం ప్రాంతాలలో సంఘటనలు విరిదిగా జరిగాయి. జమ్మూ రత్నగంలో, పూంఛ్, మెంధార్, నౌషేరా, ఆఖనూర్, జావూరీయన్‌లలోను, లగ్గుట 5కి ముందు, ఉరిరంగంలోను సంఘర్షణలు జరిగాయి.

కుప్వారాలో పట్టుబడ్డ వారివద్ద దేశ పటాలు కూడా ఉన్నాయి.

అజాద్ కాశ్మీర్ అనే పేరిట వెలువడే రేడియో పోర్కాస్టుల్లు, కాశ్మీర్ లోపల 'ఏదీ విప్లవక మండలి' లాంటి ఏర్పాటు లేకేమీ అని యీ ప్రతినిధి ఖండించారు. 'అట్టిది లేదు. కరపత్రాలు కూడా కాశ్మీర్ ప్రెస్సు ఏదీ వేయనేలేదు.'

పోతే ఒక దుండగుడును అడ్‌గామ్ గ్రామంలో ప్రజలే పట్టుకుని అధికారులకు అప్పగించారు. పైమ్యాక్సిళ్లను ప్రజలే మంటల బారి నుంచి అర్పివేసుకున్నారు. దీన్ని బట్టి యీ చర్యలకు ప్రజలలో యెట్టి సానుభూతి లేదన్నది స్పష్టం అవుతుంది. పోతే అక్రమదారులు అందరి మీదా కాల్పులు సాగించారు. వారు ప్రజలు, పోలీసులు, సేవలు అనే వ్యత్యాసం గమనించలేదు.

"గెరిల్లా యుద్ధసంసిద్ధత"

ఈ ప్రతినిధి లోగడ "అల్జీరియా ప్రవేశాల" విషయమై చర్చించారు.

గెరిల్లా యుద్ధాలతీరు" పెదిరింపులను పాక్ వాయకుల ఉపన్యాసాల నుంచి పేర్కొని మినహించారు. అంతేకాదు. గత నవంబర్‌లో భారత్ నిర్యుద్ధ సంధికి ప్రతిపాదన చేస్తే పాకిస్తాన్ తిరస్కరించడాన్ని యీ సంధర్భంలో ప్రతినిధి పేర్కొన్నారు.

పైగా పాకిస్తాన్ విదేశాంగ మంత్రి భారత్‌ను ఒక "బృహత్ ప్రణాళికలో" బెదరించారు కూడా.

"బహుశా యిలా ఘట్టాలు బెదిరించి అనవసర జోక్యం కలిగించుకోగల ఆ బృహత్ ప్రణాళికలోని భాగంగానే ఇప్పుడీ—అక్రమ పాకిస్తానీ—అధికారుల సహ మూకలు ప్రవేశిస్తున్నాయి" అని ప్రతినిధి వ్యాఖ్యానించారు.

పరిస్థితి చాలా తీవ్రతర దైనదేనని భారత ప్రభుత్వ ప్రతినిధి అంగీకరించారు. కాని, దీనిని అదుపు చేయడానికి సైనికుల ద్వారా పోలీసుల ద్వారా చాలా ఎక్కువగా ప్రయత్నాలు చేయబడ్డాయని ప్రకటించారు. ప్రజల సహాయంతో యీ దుండగీండ్రను పట్టివేయడం జరుగుతున్నది.

ఒక్క రెండు చోట్లలో తప్ప తతిమ్మా అన్ని చోట్ల యీ అక్రమ ప్రవేశం యుద్ధ విరమణ రేఖను అనుకున్న 5, 6 మైళ్ల ప్రదేశాల మేరకే జరుగుతున్నది.

పోతే బాగ్‌దన్(శ్రీనగర్ నుంచి 22 మైళ్లు)లోను మరో 35 మైళ్ల దూరంలో గల చోటా మాత్రం దుండగీండ్రు లోపలికి చొరబడ్డారు.

ఒక విదేశ పత్రికా విలేకరి యీ "ప్రవేశాలకు పాకిస్తాన్ ఏ విధంగా బాధ్యురాలని నిర్ణయిస్తున్నారు." అని అడిగారు.

ప్రతినిధి "యీ సాయుధమూకలు పొరుగున్నులో ఉన్న వీరివద్ద పాకిస్తాన్ సైనిక దళాం హోదాలు తూపే "బాడ్జీలు ఉన్నాయని చెప్పారు.

అంతేగాక వీరి ఆయుధాలు, సాధారణమైన దొంగలకు, దోపిడిగాండ్రకు అందుబాటులో ఉండేవి కానే కావు. అని అజాద్ కాశ్మీర్ సైనిక పటాలాలకు, పాకిసేనలకు చెందినవి" అని వివరించారు.

కాశ్మీర్ మంత్రివర్గం పరిశీలన

శ్రీనగర్, ఆగస్టు 10—నేటి సాయంకాలం కాశ్మీర్ మంత్రివర్గం ప్రత్యేక సమావేశం జరిపి కాశ్మీర్‌లోని తాజా పరిస్థితులను చర్చించింది.

పరిస్థితులను రాష్ట్ర హోం మంత్రి వివరించారు. "అదుపులో వున్నట్లే"నని ఆయన అన్నారు.

అంతకు క్రితం ముఖ్యమంత్రి శ్రీ సాదిక్ సైనిక, పోలీసు అధికారులతో "అక్రమ ప్రవేశాల" విషయమై చర్చించారు.



రక్షణ శాఖా మంత్రి శ్రీ చవాన్ సమాచారశాఖామంత్రి శ్రీ చౌధురి (ఎడమ ప్రక్కన మొదటివారు) కార్గిల్ వీరులను అభినందించినట్టి దృశ్యం.

శ్రీ సంజీవరెడ్డి ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

లక్షల టన్నులు, దుర్గాపూర్‌లో అరులక్షల టన్నులు, బొకారోలో ఒకటిన్నర లక్షల టన్నులు, ఉక్కు ఉత్పత్తి చేసే పరిశ్రమలు ఉన్నాయంటూ, మన అవసరాలుపోను విదేశాలకు ఎగుమతి గూడా, జరుగుతున్నదని శ్రీ సంజీవరెడ్డి చెప్పారు.

కేంద్ర ప్రభుత్వము నాలుగవ పంచవర్ష ప్రణాళిక పరిమాణాన్ని తగ్గించే ఆలోచన చేస్తుంటే ఉక్కు ఉత్పత్తికి ఏదైనా భంగం వస్తుందా అని ఒకవిలేకరి అడుగగా శ్రీ సంజీవ రెడ్డి, ఉక్కు కర్మాగారాల దశలు మార్చడంలో కొంత లేదా వుండవచ్చుగాని, చెప్పదగిన మార్పు ఉండదు అన్నారు.

4వ ప్రణాళికలో 160 లక్షల 70 వేల టన్నుల ఉత్పత్తికి ప్రణాళికలు తాము రచించామని, చెప్పారు.

విశాఖ పట్నంలో ఉక్కు కర్మాగారం విషయమై ఈ నెలాఖరు లోపల కేంద్రమంత్రి వర్గం తీర్మానం చేస్తుందా అని అడగ్గా శ్రీ సంజీవరెడ్డి ఇలా అన్నారు: "అంగ్లో—అమెరికన్ ప్రతినిధుల సంఘం తమ నివేదికను కేంద్ర ప్రభుత్వానికి ఇచ్చారు. దానిని కార్యదర్శుల స్థాయిలో పరిశీలిస్తున్నారు. మూడు సార్లు వారు సమావేశం అయినారు. మాకు సంబంధించినంతవరకు అది అయిదో కర్మాగారమనే అనాలి.

"కార్యదర్శుల స్థాయిలో పరిశీలన అయినాక అది నా దగ్గరకు వచ్చి కేంద్ర మంత్రి వర్గ పరిశీలనకు నడుతుంది. వారు ఒక నిర్ణయము చేస్తారు. విశాఖపట్నంలో 15 లక్షల టన్నుల కర్మాగారము స్థాపించాలని వారి ప్రతిపాదన."

సేలంలోనూ, భోపాల్‌లోను చిన్న కర్మాగారాలు స్థాపించే ఆలోచన ఉన్నదా అని అడుగగా శ్రీ సంజీవరెడ్డి ఆర్థికంగా గిట్టుబాటుకాని బ్రిటన్‌లో క్రన్సర్వేటివ్ ప్రభుత్వమే ఈ ఉక్కు పరిశ్రమను జాతీయం చేయ నెంచడానికి కారణము అని గిట్టుబాటు కాకపోవడమే నన్నారు.

ఉక్కు కర్మాగారాలు వందలకోట్ల రూపాయల్లో ఉంటాయని, వీటికి వందకోట్ల విదేశీమారకం అవసరం ఉంటుందని, శ్రీ సంజీవరెడ్డి అన్నారు. తమ క్రింద వున్న హిందూస్తాన్ ఉక్కు కర్మాగారంలో వున్న పెట్టుబడిలో మిగతా ప్రభుత్వ పరిశ్రమల పెట్టుబడి సగముకూరాదని, కేంద్ర మంత్రి చెప్పారు. బొకారోలో ఉత్పత్తి ఇదేళ్లు ఆలస్యం అయిందని, ఇప్పుడు ఉక్కుడ గూడా ఉత్పత్తికి సన్నాహాలు పూర్తి అయినాయని ఆయన చెప్పారు.

విశాఖపట్నంలో తుత్తు నాగను కర్మాగారము ఏర్పాటు అవుతుందని, మధ్యప్రదేశ్‌లో అల్యూమినియం కర్మాగార స్థాపనకు ఏర్పాట్లు విషయంలో జర్మనీ వెళ్లారని శ్రీ సంజీవరెడ్డి చెప్పారు. మధ్యప్రదేశ్‌తో కూడా అల్యూమినియం కర్మాగారం ఏర్పాటవుతుందన్నారు.

దేశ హితం చూసి తాము ఎక్కడ గిట్టుబాటు లాభస్థాయి అవుతుందో అక్కడ ఏ పరిశ్రమగాని పెడతామని, రాష్ట్రాల దృష్టితో కాదని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

శ్రీశైలం ప్రాజెక్టునకు మల్లిఖార్జునసాగర్ మంజూరు ఇచ్చాడని, ఎవరు దానిని అవుదా నసుకున్న లగదని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

నైవేలీలో ఉత్పత్తి అయ్యే విద్యుచ్ఛక్తి దేశానికంతకు సంబంధించింది గనుక మిగులులో అంధ్రకు కూడా యివ్వాలని ముఖ్యమంత్రి కోరారని తాము లోగడకోరి వున్నామనీ ఆంధ్రలో విద్యుత్తు చాలా తక్కువగా ఉన్నదని గనుక కొత్తగూడెం ముప్పైగు చోట్ల ఉత్పత్తి ఏర్పాట్లు జరిగితే రాష్ట్రం త్వరగా వృద్ధిలోని వస్తుందని అన్నారు.

కాశ్మీర్‌లోని పరిస్థితిని గూర్చి అడుగగా శ్రీ సంజీవరెడ్డి ఇలా అన్నారు: "పరిస్థితి బాగానే ఉన్నది. ఒకవేయి మంది దుండగీండ్లు వచ్చినంత మాత్రాన, దండయాత్ర చేసినంతమాత్రాన, జంకు ఎవిలేదు. మన సైన్యము వారికి తగు సమాధానము చెప్పగలదు. ఒకవంక కచ్ బస్సుంటం అంటూ పాకిస్తాన్ విదేశాంగ మంత్రి ఇక్కడకు వచ్చి సమాలోచనలు చేస్తామని ఏర్పాట్లు చేసుకుని ఈ విధమైన వైఖరి ప్రదర్శించడము భారత ప్రధాన మంత్రికి, దేశీయాంగ మంత్రికి సమస్యలేకాన్ని కలిగిస్తుందని అని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

40మందివిద్యార్థుల నిర్బంధం

హైదరాబాదులో ఆందోళన సందర్భంగా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 10 : హైదరాబాదులో ప్రధాన వ్యాపార కేంద్రాలయిన, ఆబిడ్స్ సెంటర్, బ్యాంకాఫీస్, కోఠీలో అల్లర్లు జరిగిన తర్వాత పటణంలోని వివిధ కళాశాలలకు చెందిన సలబై మంది విద్యార్థులను నేడు పోలీసులు జాగ్రత్త కోసం కస్టడీలోకి తీసుకున్నారు.

ఈ కస్టడీలోకి తీసుకోబడిన వారిలో వివిధ కళాశాలల విద్యార్థి సంఘాల నాయకులు కూడా ఉన్నారు. ప్రముఖ విద్యార్థి నాయకులయిన శ్రీ జైపాలరెడ్డిని, శ్రీ ఇంద్రసేనారెడ్డిని కూడా కస్టడీలోనికి తీసుకున్నారు.

పై ప్రాంతాలలో సబ్‌వేస్ దుకాణాలలోను, బ్యాంకులలోను చొరబడడానికి విద్యార్థులు ప్రయత్నించిన వాలుగు సందర్భాలలో అల్లరి మూకలను చెదర గొట్టేందుకు పోలీసులు స్వల్పంగా లాఠీఛార్జీలు చేశారు.

రోడ్లపై వెళ్లే అన్ని వాహనాల గాజు తలుపులపైనా రాళ్లు రువ్వి పాడుచేశారని పోలీసువారు చెప్పారు.

పట్టణంలో పూరేగింపులను, సభలు జరుపడాన్ని, బొమ్మలను ప్రదర్శించడం, లేఖ్ లగుల బెల్ట్‌ను క్రమబద్ధం చేస్తూ సిటీ పోలీస్ చట్టం 22వ సెక్షన్ క్రింద పోలీస్ కమిషనర్ శ్రీ ప్రభ్లాదసింగ్ ఉత్తర్వు జారీ చేశారు.

ఈ ఉత్తర్వు నేటి ఉదయం 11 గంటల నుంచి అమలులోనికి వచ్చింది. వారం రోజులపాటు అమలులో ఉంటుంది.

ఒక కానిస్టేబుల్, ఎనిమిది మంది విద్యార్థులు గాయపడగా, వారిని ఉస్మానియా ఆసుపత్రిలో అవుట్ పేషెంట్స్‌గా చికిత్స చేసినట్లు పత్రికల వారికి కమిషనర్ చెప్పారు.

కస్టడీ నిమిత్తం పోలీసువ్యాన్‌లో తీసుకువెళ్లి కొంత మంది విద్యార్థి సంఘాల నాయకులను పోలీసులు కొట్టారనీ, కోఠీ వద్ద శ్రీ జైపాలరెడ్డిని పోలీసులు లాఠీతో కొట్టారనీ విద్యార్థులు చెప్పారు.

మరం ప్రవర్తనంలో పాల్గొనబోమని

విజయవాడ రైల్వే అధికారికి జైలు శిక్ష

("ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 10—విజయవాడ రైల్వే స్టేషన్ సూపరింటెండెంటు శ్రీ డి. వి. నరసింహాయ అనీతి నిరోధక చట్టం క్రింద సికింద్రాబాద్ స్పెషల్ జడ్జి, శ్రీ శ్రీరామారావు ఒక ఏడాది 1 శిక్ష నరసం రెండువందల రూపాయల జరిమానా విధించారు.

జూన్ 21 వ తారీఖున శ్రీ నరసింహం వంద రూపాయలు లంచం పుచ్చుకుంటుండగా, కేంద్ర పరిశోధనా బ్యూరో(ప్రత్యేక పోలీసు శాఖ)కు చెందిన శ్రీ రాయన్న ఆయనను పట్టుకున్నారు.

సంజీవరెడ్డి విగ్రహంపై అత్యాచారంచేసినవ్యక్తి

రిమాండ్ ఆర్డర్ జారీ

విజయవాడ, ఆగస్టు 10 : నిన్న సాయంత్రము యిక్కడ శ్రీ నీలం సంజీవరెడ్డి విగ్రహానికి ప్రధానప్రయత్నంలోవున్న వ్యక్తిని లూలోజా ప్రిన్సిపల్ డిస్ట్రిక్టు మున్సిఫ్ మేజిస్ట్రేటు, పదిరోజులు రిమాండ్ ఆర్డరు జారీచేశారు. ఆ వ్యక్తిని యిక వైద్యపరీక్ష కోసం వైద్యధికారివద్దకు పంపుతారట. విజయవాడ టౌనుకు 5టవున్ లా అండ్ ఆర్డర్ సబ్‌ఇన్‌స్పెక్టరు శ్రీ రషీద్ ఆ వ్యక్తిని మున్సిఫ్ మేజిస్ట్రేటు ఎదుట దాఖలుచేశారు.

కలకత్తాలో 32 మంది అరెస్టు

కలకత్తా, ఆగస్టు 10 : నగరంలోని మూడు ప్రాంతాలలో ట్రాంరోడ్లు పెచ్చింపుకు నిరసనగా ప్రదర్శనలు జరిపినందుకు గాను వామపక్ష రాజకీయ పక్షాలకు చెందిన 32 మంది కార్యకర్తలను పోలీసులు నేడు అరెస్టు చేశారు.

మలేసియా సమాఖ్యనుంచి

"సింగపూర్ బహిష్కరింపబడినది"

—టుంకూవ్రాసిన లేఖలోవెల్లడి

సింగపూర్ ఉపప్రధానమంత్రి అయిన శ్రీ తోహ్ చిన్‌చ్యీ 'సింగపూర్ మలేసియా సమాఖ్యనుంచి బహిష్కరింపబడింది" నేడు వెల్లడి చేశారు.

ఒక పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, డాక్టర్ తోహ్, ప్రధాని వ్రాసిన ఉత్తరాల కాపీలు చదివారు. అందులో టుంకూ అబ్దుల్ రహ్మాన్ "మలేసియాకు సింగపూర్‌తో వాణిజ్యపరమైన సంబంధాలు ఏర్పరచుకోడం తప్పనిసరి ప్రత్యామ్నాయమార్గం లేదని" వ్రాశారు.

ఆయన అందులో ఇంకా ఇలా అన్నారు: "నేను సింగపూర్ వేర్పాటు విషయం, చాలా ఎక్కువ శ్రద్ధతో ఆలోచించాను. మన స్నేహం దృష్ట్యా మలేసియా శాంతి భద్రతల దృష్ట్యా ఈ వేర్పాటు కన్నా మరో మార్గం లేదు."

బాండ్లపై సంతకాలు చేసినందువల్ల 17 మంది విద్యార్థులను నేటి రాత్రి విడుదల చేశారు. వీరిలో విద్యార్థి నాయకులు ఎవరూ లేరు.

నెల్లూరులో ఊరేగింపు

నెల్లూరు నుంచి ఇక్కడికి అందిన సమాచారాన్ని బట్టి, వి. ఆర్. కాలేజి, కావలి కాలేజీలకు చెందిన రెండువేల మంది విద్యార్థులు ఈ ఉదయం వూరేగింపు జరిపారు. డిటెన్షన్ రద్దు కావాలనీ, విద్యార్థులు ఐక్యంగా ఉండాలనీ నినాదాలు చేశారు.

ఈ రెండు కళాశాలలోని విద్యార్థులు నిన్న తరగతులకు హాజరు కాలేదు. వీరు సమ్మెను ఈ నెల 15వ తేదీ వరకు చేయాలనుకుంటున్నారు.

శ్రీ వేంకటేశ్వర విద్యాలయ అనుబంధ కళాశాల విద్యార్థుల కార్యాచరణ సంఘ కార్యదర్శి శ్రీ వెల్లంకి జోషి, తమ కోర్కెలు యీడేరేవరకు సమ్మెను కొనసాగించ వలసిందని విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు.

విద్యార్థుల కోర్కెలు

హైదరాబాద్‌లో ఇవాళ సమ్మె చేస్తున్న విద్యార్థులను ఉద్దేశించి శ్రీ జైపాలరెడ్డి మాట్లాడుతూ, డిటెన్షన్ పద్ధతి రద్దు కావాలనీ, పరీక్ష రుసుము తగ్గించాలనీ కోరారు.

ఇవాళ రెసిడెన్సీలో వూరేగింపు చేసిన విద్యార్థులు ఒక బస్సుపైకి ఎక్కి దాని బోర్డులాగేశారు. ఆబిడ్స్‌లో రాళ్లతో అద్దాలు పగులగొట్టిన బస్సు అలాగే చాలా సేపు ఉన్నది. మధ్యాహ్నం మూడుగంటలకు ఈ ప్రాంతాలన్నిటిలోనూ ప్రశాంత పరిస్థితి నెలకొన్నది.

'సమ్మె విరమించండి'

విద్యార్థులకు డి. ఎస్. రెడ్డి హితవు

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 10—సమ్మెను వెంటనే విరమించవలసిందని ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు డాక్టర్ శ్రీ డి. ఎస్. రెడ్డి నేడు విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు. ఈ సమ్మె విశ్వవిద్యాలయ గౌరవానికి, విద్యార్థుల శ్రేయస్సుకు భంగకరమని ఆయన అన్నారు.

తమ ఆందోళనపు కోర్కెలను విరమించాలని, చదువులో నిమగ్నులు అవుతున్న తరుణంలో ఈ సమ్మె చదువుకు ప్రమాదకరమనీ ఆయన అన్నారు.

విద్యావిషయములు

హోమియోపతి పోస్టుద్వారా చదివి M.D.H., Diploma పొందండి. ప్రాస్పెక్టస్ ఉచితం. గవర్నమెంటు రిజిస్ట్రేషన్‌కూడా ఏర్పాటుచేయబడినది. వివరములకు వ్రాయండి
Hind Homoeopathic College,
(A. P. M. Sonepat, (P.B.)

ఓవర్సీస్ డ్రాఫ్ట్స్‌మెన్ కోర్సులు

ఏప్రిల్ 1966 ప్రవేశపరీక్షకు రు. 1/—తో దరఖాస్తు పంపండి
College of Engineering Technology
16A, Sterling Road, Madras-34.

DOREX
కాంతిచెడని లోహము సూళ్లు
పండగలవి మరియు అండలేనివి
అనేక ఆకర్షణీయమైన రంగులలో
చేనేత వస్త్రములకు కావలసినవి
మా వద్ద లభించును
సోల్ సెల్లింగ్ ఏజెంట్లు :
దామోదర్ సన్స్ & కంపెనీ
195, డా॥ డి. నారోజీరోడ్
బొంబాయి-1.
ఫోన్స్ : 204262-262243

విశ్వవిద్యాలయాల బిల్లులు

(1 వ పేజీ తరువాయి)

అను రోజుకి, సమర్థంగా అవి నిర్వహింపబడేలా పై అధికారి వుంటుందని శ్రీ నరసింహారావు అన్నారు.

శ్రీ రాధాకృష్ణన్ కమిటీ నివేదికలోని కొన్ని భాగాలను ఆయన ఉదహరిస్తూ, ఉపాధ్యక్షులను ఎన్నికచేసేముందులో కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం అవసరమని ఈ కమిటీ స్పష్టం చేసిందని న్యాయశాఖామంత్రి అన్నారు.

ఉపా

గంటల పంచాంగం

శ్రీ విశ్వావసునామ సం. శ్రావణ శు॥ చతుర్దశి 1965 సం. ఆగస్టు 11 బుధవారం బుధ॥చతుర్దశి: ప. 10—20; శ్రవణం: పూర్తి; వర్జ్యం: ఉ. 9—42 మొదలు 11—28 వరకు.

1965 సం. ఆగస్టు 12 గురువారం గురు॥ పూర్ణిమ: ప. 12—8; శ్రవణం: ఉ. 7—44; వర్జ్యం: ప. 12—7 మొదలు 1—52 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథములెల్లన్.
(మహాభారతము)

శ్రీ విశ్వావసునామ సం. శ్రావణ శు॥ చతుర్దశి బుధవారం

సింగపూర్

—:o:—

మలేసియా అంటూ ఏర్పడి నప్పుడు అది ఒక సమస్యగా ఏర్పడింది. మలయా, సింగపూర్, సారవాక్, ఉత్తర బోర్నియోలు భాగాలుగా, ఆ రాజ్యం మలేసియాగా అవతరించింది.

అయితే ఇందులో సింగపూర్ చేరడం అప్పుడు గొప్ప విషయం. మలయా ప్రాంతానికి కమ్యూనిస్టు ప్రమాదం వాటిల్లకుండా వుండాలంటే సింగపూర్ మలేసియాలో వుండాలని టుంకు అబ్దుల్ రహమాన్, ఆ రోజుల్లో అన్నారు. మలయాలో చైనీయులు వున్నా వారు పెద్ద సమస్య కాదని, అయితే సింగపూర్ మలయాలో చైనా కమ్యూనిస్టులు దొంగదాటుగా ప్రవేశిస్తున్నారని, అందువల్ల కమ్యూనిస్టు ప్రమాదం లేదనటానికి వీలు లేదనీ అంటూ, ఈ ప్రమాదం వున్నది కనుక మలేసియా ఏర్పడటం అవసరం అనికూడా ఆ రోజులలో ఆయన వాదించారు.

అంతేగాక ఇందుకు మలేసియా సింగపూర్‌ల మధ్య ఏకీకరణ ఒప్పందం అవసరం అన్నారు. అదేవిధంగా మలయా సింగపూర్‌ల మధ్య ఏకీకరణ ఒప్పందం కుదిరింది. అందులో రక్షణ, విదేశీ వ్యవహారాలు మొదలైన ఫెడరల్ విషయాలు మలేసియా పరం చేయబడినాయి. మలేసియాలో కొన్ని విశిష్టాధికారాలతో సింగపూర్ ఒక రాష్ట్రంగా చేరిపోయింది.

సింగపూర్ బ్రిటిష్ సైనిక స్థావరం గనుక అందుకు సంబంధించిన ఏర్పాట్లు మొదలైనవన్నీ 1963 లో మలేసియా ఏర్పడినప్పుడు కుదిరిన ఒప్పందంలో పేర్కొనబడినాయి.

ఇట్లా సింగపూర్‌తోపాటు మలేసియా ఏర్పడ్డప్పుడు అంతా సంతోషించారు. సింగపూర్ ప్రధానికూడా టుంకు అబ్దుల్ రహమాన్ మనస్సులో వున్న కారణాలే వుండి వుంటాయి. సింగపూర్‌లో చైనీయుల ప్రాబల్యం ఎక్కువ. జనాభాలో వారు అధికులు. అందువల్ల వారు సింగపూర్‌ను గనుక మలేసియా వంటి విశాల రాజ్యంలో భాగం చేస్తే, ఈ సమస్యయొక్క తీవ్రత కొంత తగ్గవచ్చు. అనేక జాతుల జనాభాలో వీరుకూడా ఒకరి హద్దులలో ఉండడము, ఉండటము సాధ్యమవుతుందని అనుకుని వుంటారు.

అప్పటి పరిస్థితులలో ఆ ఆలోచన సవ్యంగానే వుంది అయితే ఆ పరిస్థితులలో మార్పు వచ్చింది. ఇండొనేసియా మలేసియాపై తిరుగుబాటును అధికం చేసింది. సింగపూర్‌లో జాతి కలహాలు కూడా అధికమవుతూ వచ్చాయి. దీనికి తోడు ఫెడరల్ ప్రభుత్వం విధానాలవల్ల సింగపూర్‌లో అనుమానాలు కూడా ప్రాదుర్భవించాయి. మలేసియా కేంద్ర ప్రభుత్వం "మలయా జాతి జన్మ" పట్ల పక్షపాతంతో వ్యవహరిస్తున్న లక్షణాలు గోచరం అయినాయి. ఇప్పుడు మలేసియాతో సింగపూర్ తెగ తెంపులకు సంబంధించిన ఏర్పాటుకు ఈ "జాతి సమస్య" యే ప్రధానమైన కారణంగా పేర్కొనబడుతున్నది. సింగపూర్‌లోని చైనా జాతీయులు మలయా జాతీయులు సామరస్యంతో జీవించడం కన్నమైపోతున్న పరిస్థితే ఈ విడిపోవడానికి కారణమైనట్లు పేర్కొనబడుతున్నది. అంటే ఎందుకోసం ముందు సింగపూర్ మలయాలు, మరికొన్ని ప్రాంతాలు కలసి మలేసియాగా ఏర్పడ్డాయో, ఆ కారణం ఇప్పుడు వృథా అయిపోయింది. ఇది కమ్యూనిస్టులకు విజయం అని పరిశీలకులు అంటున్నారు. పరిశీలకులు ఇట్లా భావిస్తున్నారంటే ఈ తెగతెంపులకు జాతి సమస్య ఒక్కటి గాక ఇండొనేసియా మలేసియా తగాదాకూడా ఒక కారణం ఏమో నని భావించవలసి వుంటుంది. ఈ తెగతెంపులు జరిగి సింగపూర్ స్వతంత్ర రాజ్యమైన అనంతరం ప్రధాని టుంకు అబ్దుల్ రహమాన్, అన్న మాటలు కూడా ఈ అనుమానాన్ని బలపరుస్తున్నాయి. ఇప్పుడు సింగపూర్‌ను ఇండొనేసియా, చైనా మొదలైన రాజ్యాలు "ఆ రాజ్యాలను సింగపూర్ గుర్తిస్తే, పరిస్థితి తనకు ప్రతికూలంగా తయారైపోతుంది. పైగా ఇప్పుడు జాతి సమస్యమీద ఈ విచ్ఛిత్తి జరిగింది కనుక ఈ సమాఖ్యలోని ఇతర భాగాలలోకూడా ఈ రకమైన తెగతెంపులు చేయటం వ్యాపించవచ్చు. ఇట్లా ఇది విపరీతి పరిణామాలకు స్థానం కాగల వ్యవహారంగా రూపు దాల్చే సావకాశం ఇక్కడ కన్పిస్తున్నది.

అయితే ఇక్కడ సింగపూర్‌ను, సింగపూర్ ప్రభుత్వాన్ని హద్దులలో పెట్టేటంశం ఒక్కటి వుంది. అది అద్భుతమైన బ్రిటిష్ స్థావరం; ఆ స్థావరాన్ని గూర్చి వున్న ఒప్పందం.

—:o:—

భారత స్వాతంత్ర్య ఉత్సవం

ఢిల్లీలో ఏర్పాట్లు ప్రారంభం

న్యూఢిల్లీ, ఆగస్టు 10: స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో ఆగస్టు 15న ఎర్రకోటపై జాతీయ పతాకాన్ని ఎగుర వేసేందుకు ఏర్పాట్లు ప్రారంభమైనాయి.

త్రివిధ దళాలకు, ఢిల్లీ పోలీసు దళానికి చెందిన రెండువందల మంది ఆగస్టు 15న ప్రధానికి సైనిక వందనం సమర్పిస్తారు. వీరు రిహార్సల్సు మొదలు పెట్టారు. (ఒక్కొక్క దళంనుంచి 50 మంది వంతున ఈ నాలుగు దళాలనుంచి మొత్తం 200 మంది ఈ సైనిక వందనంలో పాల్గొంటున్నారు.)

ఈ సైనిక వందనంతో పాల్గొనేవారు ఆగస్టు 15న ఉదయం 7.07 లకు ఎర్రకోట ముందు హాజరవుతారు. ఎర్రకోట లాహోర్ గేట్ వద్దకు ప్రధాని శ్రీ శాస్త్రి ఉదయం 7.10 లకు వస్తారు. ప్రధాని శ్రీ శాస్త్రి సైనిక వందనం స్వీకరించిన తర్వాత ఎర్రకోట వద్దకు వెళ్లి 7.35 లకు జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారు. ఆ సందర్భంలో 31 తుపాకులు పేల్చడం జరుగుతుంది. విమానబలానికి చెందిన బ్యాండు దళం జాతీయగీతాన్ని ఆలపిస్తుంది. ఆ తర్వాత ప్రధాని శ్రీ శాస్త్రి ప్రసంగిస్తారు.

వరదలు-వాటి నివారణ-4

1964 జనవరిలో కేంద్ర వరదల కంట్రోలుబోర్డు సమావేశం జరిగింది. ఈ వరదల విషయంలో ముందుచూపుతో గూర్చి ఆలోచించి తగునిపార్పులు చేయడానికి గాను, ఒక సంఘాన్ని వేయవలసిందిగా యీ బోర్డువారు సూచించారు. 1964 ఫిబ్రవరి 22 న కేంద్రప్రభుత్వం ఒక తీర్మానంచేసి ఆ సంఘాన్ని నియమించింది.

ఇది, అనగా యీ సంఘం మంత్రుల సంఘం. ఇందులో వరదలచేత బాధపడుతున్న రాష్ట్రాలలో వరదకంట్రోలు సంగతులను చూస్తున్న మంత్రులు, కేంద్ర ఆర్థిక శాఖ, జల విద్యుచ్ఛక్తి, ప్రణాళికాసంఘం, కేంద్ర జలవిద్యున్మండలి ప్రతినిధులు సభ్యులు. రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్, అస్సాం, బీహార్, జమ్ము—కాశ్మీర్, కేరళ, మహారాష్ట్ర, ఒరిస్సా, పంజాబు, ఉత్తర ప్రదేశ్, పశ్చిమబెంగాల్‌లకు మంత్రులస్థాయి ప్రాతినిధ్యం యీ సంఘంలో కల్పించబడింది. బీహార్ నీటిపారుదలల మంత్రి శ్రీ ఎం. పి. సిన్హా యీ సంఘం సంచాలకుడు. 1964 డిశంబరులో యీ సంఘం తన నివేదికను సమర్పించింది.

ఈ నివేదిక మూడుభాగాలుగా వుంది. మొదటి భాగంలో అఖిల భారత సమస్యలు, విధానాలు విడమరచబడినాయి. రెండో భాగంలో వరదపరిస్థితి సమీక్షచేయబడింది. వివిధ రాష్ట్రాల తాలూకు వరదల సంగతి ఇందులో వుంది. మూడోభాగంలో ఆ యా రాష్ట్రాలలో వరదనిరోధంకోసం జరిగిన పనులు పేరొద్వారా ప్రదర్శించబడినాయి.

శ్రీ ఎం. పి. సిన్హా యీ నివేదికను కేంద్ర జలవిద్యుత్ శాఖామంత్రికి సమర్పించారు. సమర్పిస్తూ, ఇట్లా చెప్పారు: "1954 నుంచి దేశంలో వరదలను నిరోధించడానికి ప్రభుత్వపైనవని జరిగింది. అయితే అందుమూలంగా 25 శాతం సమస్యలు మాత్రమే తీరాయి. ఇంకా 75 శాతంపని అట్లా మిగిలివుంది. ముందు ముందు యీ మిగిలిన కార్యభారాన్ని నిర్వహించడానికాను ప్రత్యక్షమైనట్టి జరగవలసి వుంది. ఇప్పుడు జరిగినదానికంటే ఎంతో ఎక్కువపని జరిగితేగాని, వరదలవల్ల బాధ లేకుండా ప్రజలను తగుమాత్రపు రక్షణ లభించింది అని చెప్పగల్గడం కష్టం అవుతుంది."

ఈ సంఘం తెల్పిచెప్పిన విషయాలు, చేసిన సిఫార్సులు యీవిధంగా వున్నాయి:

(1) 1954 నుంచి యీవిధమైన పనులు జరిగాయి. (అ) 4300 మైళ్ల కొత్త కరకట్టలు నిర్మించబడినాయి. (ఆ) 4900 మైళ్ల మురుగుపారుదల కాలువలు త్రవ్వబడినాయి. (ఇ) పట్టణాలు వరదబెబ్బ తగలకుండా దేశంలో కొన్ని స్కీములు అమలు జరిగాయి. ఇందువల్ల దాదాపు 80 పట్టణాలకు రక్షణ చేకూరింది. (ఈ) పర్వతకాలం వచ్చిందంటే "ముచగవాం, లేదావాం"గా వుండే గ్రామాలలో దాదాపు 4600 గ్రామాలకుపైగా బరంతులలోకి, ఆ గ్రామాలు వరదమట్టానికి మించిన ఎత్తులో వుండేవిధంగా ఉద్ధరించబడినాయి. (ఎ) పశుసంపద్వులకు ఎన్నింటికో మరమ్మతులు చేయడం అయింది.

1954 నుంచి యీ కార్యక్రమాన్ని నిర్వహించడానికిగాను అయిపళర్చు లక్షాలింది విధంగా వుంది:

(1) మొదటి ప్రణాళికలో రు. 13.77 కోట్లు.

(2) రెండవ ప్రణాళికలో రు. 49.05 కోట్లు.

(3) మూడవ ప్రణాళికలో ఖర్చుఅయ్యేది— రు. 84.97 కోట్లు.

(4) మొత్తం మూడు ప్రణాళికలోను రు. 147.79 కోట్లు.

ఈ కార్యక్రమాలను అమలుపరచడంవలన కల్గిన లాభాలు, పొదుపులు:—

(1) ఎప్పుడూ వరదదెబ్బకు గురిఅయ్యే పంటభూములలో 100 లక్షల ఎకరాలకు ఆ బాధనుంచి కొంతమేరకు రక్షణ చేకూరింది.

(2) పట్టణ పంట్లక్షణకు సంబంధించి విస్తృతంగా చేసిన పనులవలన 80 పట్టణాలకు రక్షణ సమకూరింది. భవిష్యత్తు ఆ పట్టణాలకు పూర్తిరక్షణ చేకూరిందని అనడం కన్నమే అయినా, కొంతవరకు వరదాళినిదల్తి నిర్ణయించడానికి మాత్రం చెప్పవచ్చు.

(3) అదేవిధంగా పైన పేర్కొన్నట్లు 4300 గ్రామాలకు కూడా రక్షణ సమకూర్చబడింది.

(4) ఇదిగాక ఇంకా కొన్ని కొన్ని పనులు కొనసాగుతున్నాయి. అని మూడో ప్రణాళిక అంతానికిగాని పూర్తికావు. ఆ పనులు పూర్తి అయితే యీ కార్యక్రమాలవల్ల మరింత లాభము, పొదుపును సమకూరిస్తాయి.

ఇట్లా ఇంతవరకు జరిగిన పనినిగూర్చి చెప్పాలంటే, అది ప్రశస్తంగా వున్నదనే అనాలి. మూడో ప్రణాళిక పూర్తిఅయ్యేనాటికి దేశంలో పావుభాగం పనిమాత్రమే యీ కార్యక్రమాల వల్ల తీరినట్లు అవుతుంది. మిగిలిన ముప్పావు భాగం పనిని తీర్చడానికి నాల్గవప్రణాళికలో, ఐదవ ప్రణాళికలో, ఇంకా అవసరాలనూ కూడా ఎంతోపని జరగవలసి వుంటుంది.

ఇప్పుడు ఇక జరగవలసివున్న పనులలో కొన్ని ముఖ్యమైనవి వున్నాయి. ఇప్పటికి పెద్ద పెద్ద కరకట్టలు కొన్ని నిర్మించబడినాయి. వాటిని జాగ్రత్తగా పరిరక్షించుకోవలసిన అవసరం వుంది. ఈ విషయంలో పెద్దజాగ్రత్త అవసరం. రాష్ట్రప్రభుత్వాలు ఇక్కడ ఎక్కువ విధంగా ఆలోచించవలసివుంది. ఈ కరకట్టల రక్షణబాధ్యతను గ్రామసభలకుగాని, జిల్లాపరిషత్తులకుగాని అప్పగిస్తే ఎట్లా వుంటుందో చూడాలి. ఈ కరకట్టల రోజువారీ పరిరక్షణను పరిరక్షిస్తాయి. అందుకుగాను భటులంటూనని ఏదో చేయవలసి వుంటుంది.

ఒక్క కరకట్టలను పటిష్టంచేయటంతోనే పని తీరిపోయేదికాదు. వరదల నిరోధానికి అంతకన్నా ఎక్కువ పనులు జరగడం అవసరం. సమగ్రంగా పైనారు, నీరాడియము, పెద్ద స్టోరేజి రిజర్వాయిలను నిర్మాణం చెయ్యాలి. కాలువలు త్రవ్వాలి. అంతేకాదు ప్రతి నదిలను పల్లింపు కార్యక్రమాలను చేపట్టాలి. ఇదిగాక అవసరమవుతే పనులు మరికొన్ని వున్నాయి. వరదలు వస్తున్నట్లు హెచ్చరికలు ఇచ్చేందుకు ఏర్పాట్లు, వరదలు వస్తున్నట్లు తెలియజెప్పే పద్ధతులు, వరదల మందలాలు ఏర్పాటు, వరదభీమా మొదలైనవి ఇటువంటివి. వీటినిగూర్చికూడా రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రప్రభుత్వము కూడా లలోచించవలసి వుంది.

వరదలను గురించిన విషయాలు పరిశీలిస్తున్నారు. అందులో అవుచ్చిన్నం కూడా చూస్తున్నారు. వరదలను నివారించడంలో కూడా రాష్ట్రప్రభుత్వాలు, కేంద్రప్రభుత్వ శాఖలు కూడా చురుకైన ప్రయత్నాలు చేస్తున్నాయి. అయితే యీ వరదలవల్ల నష్టాన్ని నివారించడానికి కేవలం ఆయుధాలతోనే పనిచేయవలసి వుంటుంది. కాని ఇప్పుడు దాదాపు 125 కోట్ల రూపాయలు మాత్రమే యీ వర్షాన్ని ప్రణాళికలో కేటాయించాలని అనుకుంటున్నట్లు ఇదుటికివచ్చిన సమాచారం అంచనాలనుబట్టి తెలుస్తున్నది.

రాష్ట్రాలలో వరదల నిరోధానికి పనులు జరుగుతున్నాయి. ఈ పనులలో ఇదా చెప్పదగిన వ్యక్తిగా నిర్వహణకు లోపము. నిర్మాణాలు, నిర్వహణకు అధికంగా ఖర్చు అవుతుంది. అందుకుగాను ఇదివరకే ఏదో చేయవలసి వుంటుంది.

ఒక్క కరకట్టలను పటిష్టంచేయటంతోనే పని తీరిపోయేదికాదు. వరదల నిరోధానికి అంతకన్నా ఎక్కువ పనులు జరగడం అవసరం. సమగ్రంగా పైనారు, నీరాడియము, పెద్ద స్టోరేజి రిజర్వాయిలను నిర్మాణం చెయ్యాలి. కాలువలు త్రవ్వాలి. అంతేకాదు ప్రతి నదిలను పల్లింపు కార్యక్రమాలను చేపట్టాలి. ఇదిగాక అవసరమవుతే పనులు మరికొన్ని వున్నాయి. వరదలు వస్తున్నట్లు హెచ్చరికలు ఇచ్చేందుకు ఏర్పాట్లు, వరదలు వస్తున్నట్లు తెలియజెప్పే పద్ధతులు, వరదల మందలాలు ఏర్పాటు, వరదభీమా మొదలైనవి ఇటువంటివి. వీటినిగూర్చికూడా రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్రప్రభుత్వము కూడా లలోచించవలసి వుంది.

వరదలను గురించిన విషయాలు పరిశీలిస్తున్నారు. అందులో అవుచ్చిన్నం కూడా చూస్తున్నారు. వరదలను నివారించడంలో కూడా రాష్ట్రప్రభుత్వాలు, కేంద్రప్రభుత్వ శాఖలు కూడా చురుకైన ప్రయత్నాలు చేస్తున్నాయి. అయితే యీ వరదలవల్ల నష్టాన్ని నివారించడానికి కేవలం ఆయుధాలతోనే పనిచేయవలసి వుంటుంది. కాని ఇప్పుడు దాదాపు 125 కోట్ల రూపాయలు మాత్రమే యీ వర్షాన్ని ప్రణాళికలో కేటాయించాలని అనుకుంటున్నట్లు ఇదుటికివచ్చిన సమాచారం అంచనాలనుబట్టి తెలుస్తున్నది.

రాష్ట్రాలలో వరదల నిరోధానికి పనులు జరుగుతున్నాయి. ఈ పనులలో ఇదా చెప్పదగిన వ్యక్తిగా నిర్వహణకు లోపము. నిర్మాణాలు, నిర్వహణకు అధికంగా ఖర్చు అవుతుంది. అందుకుగాను ఇదివరకే ఏదో చేయవలసి వుంటుంది.

ఒక్క కరకట్టలను పటిష్టంచేయటంతోనే పని తీరిపోయేదికాదు. వరదల నిరోధానికి అంతకన్నా ఎక్కువ పనులు జరగడం అవసరం. సమగ్రంగా పైనారు, నీరాడియము, పెద్ద స్టోరేజి రిజర్వాయిలను నిర్మాణం చెయ్యాలి. కాలువలు త్రవ్వాలి. అంతేకాదు ప్రతి నదిలను పల్లింపు కార్యక్రమాలను చేపట్టాలి. ఇదిగాక అవసరమవుతే పనులు మరికొన్ని వున్నాయి. వరదలు వస్తున్నట్లు హెచ్చరికలు ఇచ్చేందుకు ఏర్పాట్లు, వరదలు వస్తున్నట్లు తెలియజెప్పే పద్ధతులు, వరదల మందలాలు ఏర్పాటు, వరదభీమా మొదలైనవి ఇటువంటివి. వీటినిగూర్చికూడా రాష్ట్ర

బ్రిటిష్ కన్సర్వేటివ్ పార్టీ నూతన నాయకుడుగా ఎన్నికైన శ్రీ ఎడ్వర్డ్‌హీత్. (యు.పి.ఐ).

ఎడ్వర్డ్ హీత్

బ్రిటన్‌లో కన్సర్వేటివ్ పార్టీ నాయకునిగా శ్రీ ఎడ్వర్డ్‌హీత్ ఎన్నికైనారు. సర్ అలెక్‌డగ్లస్ హోం నాయకుడ్వ పదవికి రాజీనామా యివ్వటంతో ఈ ఎన్నిక జరిగింది. శ్రీ హీత్ ఎన్నికలో కన్సర్వేటివ్‌పార్టీలో మునెన్నడూ లేనంతటి మార్పులు జరుగవచ్చును.

ఈ మార్పులను తీసుకు వచ్చే వ్యక్తి శ్రీ ఎడ్వర్డ్ రిచర్డ్ జార్జిహీత్ (49 సం.) 1950 నుండి అయన పార్లమెంటులో జెక్స్‌లీ నియోజక వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కష్టాల మధ్యలో నాయకత్వం వహించటం అయనకు కొత్తేమీ కాదు.

శ్రీ హీత్ మధ్యతరగతికి చెందిన వ్యక్తి. ఆయన తండ్రి బ్రిటన్ దక్షిణ కోస్తా ప్రాంతమైన రామ్‌గేట్ వద్ద నివసిస్తున్నారు.

'బెడ్‌హీత్' కష్టపడి పైకి వచ్చారు. దేశంలో సామర్థ్యంతోమైన, విజయవంతమైన ప్రభుత్వం ఏర్పడడానికి టోరీ సిద్ధాంతాలు అత్యుత్తమమైన పునాదిగా నిలబడతాయని శ్రీ హీత్ అభిప్రాయం. అందుకనే ఆయన టోరీ పక్షంలో చేరారు.

బ్రిటన్‌లోని ఏ ఉన్నత పబ్లిక్ స్కూల్లోను ఆయన చదువుకోలేదు. రాప్స్‌గేటులోని చాతం హేస్‌స్కూల్లో ఆయన చదువుకున్నారు. ఇది ఒక వ్యాకరణ పాఠశాల. బాంబాయిలోని కేథడ్రెల్ స్కూలులో దీనిని పోల్చవచ్చును. తర్వాత ఆయన ఆక్స్‌ఫర్డ్‌కు వెళ్ళారు. బడిలో చదువుకుంటున్న అయనకు చివరి సంవత్సరాలలో రాజకీయాలలో ఆసక్తి కల్గింది. బాలియాల్‌లో చదువుకుంటున్నప్పుడు శ్రీ ఆసక్తి ఎక్కువైంది.

అక్కడ ఆయన ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయ కన్సర్వేటివ్ సంఘానికి అధ్యక్షులనూ పని చేశారు. 1939 లో ఆయన ఆక్స్‌ఫర్డ్ సమాఖ్యకు అధ్యక్ష పదవిని స్వీకరించారు.

1940 లో శ్రీ హీత్ రాచ తుపాకీదళంలో గన్నర్‌గా చేరారు. ఆ సమయంలో ఆయన ఫ్రాన్సు బెల్జియం, హాలెండ్, జర్మనీలలో పని చేశారు. లెఫ్టినెంట్ కర్నల్ హోదాను అందుకున్నారు. యుద్ధ సేవలో ఆయన ప్రశంసలను అవార్డులను అందుకున్నారు. తరవాత తరం ఆయన సివిల్ సర్వీసు తాలూకు అడ్మినిస్ట్రేటివ్ విభాగంలో చేరారు.

1950 లో ఆయన ఈ ఉద్యోగానికి రాజీనామా యిచ్చారు. కన్సర్వేటివ్ అభ్యర్థిగా జెక్స్‌లీ నియోజకవర్గం నుండి పార్లమెంటుకు పోటీ చేసి వెళ్ళారు. అప్పటినుండీ ఆయన పార్లమెంటులో ఆ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. శ్రీ హీత్ సైనికునిగా ఎంతటి శ్రద్ధాశక్తులను కనబరిచారో రాజకీయవేత్తగా కూడా అంతటి శ్రద్ధాసక్తులను కనబరుస్తున్నారు. తన లక్ష్యం మార్పులను తీసుకు రావటం, స్వంతానికే కాకుండా ఇతరులకు కూడా జీవితాన్ని అన్ని విధాలా మెరుగు చేయటం అని శ్రీ హీత్ చెప్పారు.

శ్రీ హీత్‌కు ఇంతకన్నా తీవ్రమైన భావాలు కల పార్టీ నడుస్తుందని ఎవరైనా అనుకోవచ్చును. కాని ఆయనకు సామ్యవాదం నచ్చదు. అది పనికిమాలిన రాజకీయ వాదం అని ఆయన అంటారు. సామ్యవాదంలో ఆలోచనకు తగిన చోటు లేదందున దానిని ప్రయోజనకరంగా కార్యాచరణలో పెట్టడానికి వీలుకాదని ఆయన అభిప్రాయం.

కన్సర్వేటివ్ పార్టీలోని మేధావులను ఉపయోగించుకుని, పిష్టమైన పైభాగాన అవలంబించి పార్టీ బ్రిటిష్ జీవనంలో మంచి మార్పును తేగలదని ఆయనకు గట్టినమ్మకం కల్గింది. పార్టీ సభ్యులలో స్వలాభపరులను అణగద్రొక్కటంవల్ల మొత్తం మీద మేలు జరుగుతుందని భావించినప్పుడు ఆయన వారిని తొక్కి పెట్టడానికి సంసిద్ధతను చూపించారు.

బ్రిటన్‌కు ఐరోపా సమిష్టి విపణిలో సభ్యత్వాన్ని సంపాదించటానికి ఆయన చేసిన గట్టి ప్రయత్నం ఈ విషయాన్ని నిరూపిస్తున్నది. బ్రిటన్‌కు సమిష్టి విపణిలో సభ్యత్వం లభించటం అంటే దేశంలోని అనేక పరిశ్రమలకు కష్టాలన్న మాట. ఆయన స్వలాభపరులపై దెబ్బ తీసే ఒక శాసనాన్ని పార్లమెంటు ప్రవేశ పెట్టేట్లు చూశారు.

ఆయన లేకగా నవ్వుతున్నట్లు కనబడతారు గాని ఆయన కళ్లలో కఠినత్వం కనబడుతుందని ఆయన ప్రత్యర్థులు ఆయనను గూర్చి అంటారు.

మాజీ లేబర్ చీఫ్‌విప్ శ్రీ హెర్బర్ట్ బౌడెన్ శ్రీ హీత్‌ను గురించి యిలా అన్నారు: శ్రీ హీత్ ప్రభుత్వ చీఫ్‌విప్‌గా ఉన్నప్పుడు ఆయన ఎలువంటి గొడవ చేయలేదు. కేకలు కాని అల్లరి కాని ఎప్పుడూ జరగలేదు. కాని ఆయన నెమ్మదిగా తన ఆర్డర్లు గట్టిగా అంటే పెట్టుకుని ఉండేట్లు చూసేవారు. తన పార్టీ వారిని లాబీల్లోకి నడిపించేవారు.

ఆయన శక్తివంతుడైన ప్రత్యర్థి అని కూడా శ్రీ బౌడెన్ పేర్కొన్నారు.

తన వారిని పరిగెత్తించకుండా నడిపించే వాడే అత్యుత్తమ నాయకుడని అంటూ ఉంటారు. ఈ వర్ణన ప్రధాని కావటానికి అవకాశం ఉన్న శ్రీ హీత్‌కు సరిపోతుంది.

టీవీలోగా శ్రీ హీత్ చూపించిన నెమ్మదితనాన్ని చూసి ఆయన పార్టీ సహచరులలో అనేకులు ఆయనకు "నవ్వే స్టింగ్‌రేలర్" అని పేరు పెట్టారు.

శ్రీ హీత్ బ్రహ్మచారి. "వాడు ఎప్పటికైనా పెళ్ళి చేసుకుంటాడని అనుకోను. వాడు రాజకీయాలను, తన దేశాన్ని వరించాడు" అని ఆయన తండ్రి అన్నారు. (వాఫెన్)

—:o:—

శ్రీ థార్న్‌టన్‌మూర్ హౌస్

కడపకుదురులో అగ్ని ప్రమాదం

మూడు పూరిండ్లు దగ్ధం

కడపకుదురు, ఆగస్టు 10: బాపట్ల తాలూకా కడపకుదురు గ్రామంలో గత శనివారం మధ్యాహ్నం రైల్వేస్టేషన్ సమీపంలో అగ్నిప్రమాదం సంభవించి మూడు పూరిండ్లు పరశురామప్రీతి అయినవి. సుమారు రెండువేల రూపాయల ఆస్తి నష్టం సంభవించింది.

పాలు కల్తి

నేరస్తులపై తీవ్రచర్య: మంత్రి హామీ

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 10: పాలకల్తికి బాధ్యులైన వారిపై ప్రభుత్వం తీవ్ర చర్యలు గైకొనగలదని రాష్ట్ర ఆహార, వ్యవసాయ శాఖలమంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి నిన్న సాయంత్రం భక్తరామదాసు నిలయంలో చెప్పారు.

వినియోగదారులు సమస్యలపై జరిగిన సదస్సు ముగింపు సందర్భంలో శ్రీ బలరామిరెడ్డి ప్రసంగిస్తూ పాలకల్తి నిరోధక చట్టం అమలు విషయంలో ఏ సంస్థ పట్ల సానుభూతి వుండబోదని, ఈ చట్టంనుంచి ఎవరికీ మినహాయింపులేదని హెచ్చరించారు. సమగ్ర పాల సరఫరా పథకం కింద పనిచేసే విభాగాలు లేదా మహిళా ఉపాధి పథకం కింద నిర్వహించే క్యాంటీనులనుంచి పరీక్షార్థం పాలను సమకూరు తీసుకోవచ్చని మంత్రి చెప్పారు.

కొన్ని సందర్భాలపై చేసిన ఆరోపణలకు శ్రీ బలరామిరెడ్డి సమాధానమిస్తూ, ప్రభుత్వం ఖండలో ఏ ఒక్కరి పట్ల పక్షపాతం చూపలేదని అన్నారు. హైదరాబాద్ నగర పాలక సంఘం వారు యివాళ నుంచి పరీక్షార్థం పాలు సమకూర్చి పంపవచ్చని, ఎవరైనా దోషులుగా కనుగొంటే, ఎట్టి చర్య అయినా తీసుకొనడానికి ప్రభుత్వం వెనుకాడదని మంత్రి చెప్పడంచారు.

తేనెనింగ్ అవిరోధాన్నాలు, సరఫరా గురించి శ్రీ బలరామిరెడ్డి ప్రస్తావించి వినియోగదారులు ప్రభుత్వానికి సంపూర్ణ సహకారం అందజేస్తే విజయం తొంగ రవాణాను కట్టుదిట్టంగా నిరోధించ వచ్చని చెప్పారు.

కేంద్ర సహకార, సమాజవికాస శాఖల మంత్రి శ్రీ ఎస్. కె. డే, ఆంధ్రప్రదేశ్ సహకార శాఖ మంత్రి శ్రీ తోట రామస్వామి గారలు మొన్న ఈ సదస్సులో ప్రసంగించారు.

** దినఫలం **

మేషం వ్యవహారాలు: ఆగస్టు 11 బుధవారం తిథి మంచిదికాదు. నక్షత్రం మంచిది; 12 గురువారం మధ్యాహ్నం గం. 1—52 వరకు తిథి మంచిదికాదు. తరువాత మంచిది. నక్షత్రం మంచిది. ప్రయాణాలు: ఆగస్టు 11 బుధవారం తిథి మంచిది కాదు. నక్షత్రం మంచిది (పగలయోగం మంచిది); 12 గురువారం మధ్యాహ్నం గం. 1—52 వరకు తిథి మంచిదికాదు. తరువాత మంచిది. నక్షత్రం మంచిది (పగలయోగం మంచిది) (పట్టణములను, దుర్ముహూర్తమును గమనించి చెప్పగలరు)

11-8-1965 బుధవారం

శ్రీ శు॥ 1887 శ్రావణ మాసం 20

మేషం

ఇతరుల దృష్టిలో ఈ దినం మీకు యోగంగానే వుండే కాని మీకు మాత్రం అంత సంతృప్తికరంగా ఉండదు. ఆర్థిక వ్యవహారాల్లో మీరు మొగమాటాలు లేకుండా పోవడం వలన ముందుముందు ఇబ్బందికి గురి కావలసి వస్తుంది. లక్ష్మీ నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే అనుకూలంగా ఉంటుంది.

వృషభం

చిరు ఎత్తున చేసే వ్యాపారాల్లో మీ ప్రయత్నాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. బంధువుల వ్యవహారాల్లో ఇది వరకు యేర్పడిన చికాకులు తొలగిపోతాయి. సంతోషకరమైన వార్తలను వింటారు. సజ్జన సాంగత్యం లభిస్తుంది. రోహిణి నక్షత్ర జాతకులకు మాత్రం అంత బాగా ఉండదు.

మిథునం

ఈ దినం కూడా అనుకూలంగా ఉంటుందని ఆశించడానికి లేకపోయేదేమీ లేదు. వృత్తి వ్యాపారాల్లో మీరు యింత బాగా ప్రవర్తించినా అది ఇతరులకు చెడుగానే కన్పిస్తుంది. ప్రయాణాలు వాయిదా వేయడం మంచిది. పునర్వసూ నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

కర్కాటకం

ఆరోగ్యం మీకు యెలాగ ఉన్నా, వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ఒడుదుడుకులు లేకుండా సాగిపోవడం వలన ఈ దినం సంతృప్తికరంగానే ఉంటుంది. మీరు కాంట్రాక్టుపాల్లో పాల్గొంటారు. పుష్యమీ నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే అనుకూలంగా ఉంటుంది.

సింహం

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలకు కొన్ని ఆటంకాలు వచ్చేటట్లు కన్పిస్తాయి. గాని మీరు చాకచక్యంతో వ్యవహరించడం వాటిని అధిగమించి తగిన అభివృద్ధిని సాధించ గలరు. వృత్తి రీత్యా చేసే ప్రయాణాలు ప్రయోజనకరంగా ఉంటాయి. పుబ్బా నక్షత్ర జాతకులకు మాత్రం అనుకూలంగా ఉండదు.

కన్య

ఆదాయం బాగానే ఉన్నా, రావలసిన డబ్బు సమయానికి అందక కొంత ఇబ్బంది కలుగుతుంది. సాంఘిక కార్యక్రమాల్లో పల్లు కేటాయింపులు పెరుగుతాయి. ఇతరుల సమస్యలు మీకు సంతోషకరమైన వార్తలను తీసుకొస్తాయి. ఉత్తర నక్షత్

వియత్నాం సమస్య

జాన్సన్ విధానాలకు కాంగ్రెస్‌లో వ్యతిరేకత

—అమెరికా అధ్యక్షుని ఒప్పుకోలు

వాషింగ్టన్, ఆగస్టు 10:

వియత్నాంపై తం విధానానికి పార్లమెంటులోని కొందరు రిపబ్లికన్స్, డెమొక్రాట్స్ కూడా వ్యతిరేకిస్తున్నారని, అయితే పెక్కు మంది పార్లమెంటు సభ్యులు తనను బలపరుస్తున్నారని అమెరికా అధ్యక్షుడు శ్రీ జాన్సన్ ప్రకటించారు

వియత్నాంపై ఏకపక్ష నిర్ణయాలపై ఏకాభిప్రాయానికి తాను ఎదురుచూడడం లేదని ఆయన అన్నారు.

వియత్నాం పరిస్థితి సమీక్షాకంలో వున్నదని, పెక్కుసందర్భాలలో అనుకున్నదానికంటే మెరుగుగా వున్నదని ఆయన చెప్పారు.

శ్రీ జాన్సన్ నిన్నరాత్రి పత్రికా విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ, దక్షిణ వియత్నాంలో దురాక్రమణను వ్యతిరేకించబడేవరకు అక్కడ అమెరికా తన పోరాటాన్ని కొనసాగిస్తుందని స్పష్టంగా చెప్పారు. వియత్నాం విధానంపై పార్లమెంటులో పెద్దగా వ్యతిరేకతలేదని ఆయన అన్నారు.

శ్రీ జాన్సన్ నిన్న ఉదయం వియత్నాం వ్యవహారంపై సెనెట్‌లోని సగంమంది సభ్యులతో చర్చలు జరిపారు.

ఎనిమిదిరోజులపాటు ఈ చర్చలు సాగుతాయి. రాగల రెండురోజులలో మిగతా సెనేటర్లను, ప్రతినిధులసభ సభ్యులను శ్రీ జాన్సన్ కలుసుకుంటారు. ఆయన 17 వ తేదీన నందమంది నాయక ప్రముఖులను కలుసుకుంటారు.

టెక్సాస్‌లో అమెరికా మాజీ రాయబారి జనరల్ మాక్స్‌వెల్ టేలర్ నిన్న ఉదయం సెనేటర్లతో జరిపిన సమావేశంలో వియత్నాం పరిస్థితిలో ఆశాకిరణాలను గురించి వివరించారని శ్రీ జాన్సన్ చెప్పారు. జనరల్ టేలర్ నివేదిక చాల ప్రోత్సాహకరంగా వున్నదని ఆయన అన్నారు.

గతవారంలో ఘనా అధ్యక్షుడు ఎన్‌క్రుమా మంచి ప్రత్యేక సందేశం తీసుకొనివచ్చిన శ్రీ సాకెకు తాను ఇచ్చిన సమాధానంలో వాస్తవంగా ఉపయోగించిన మాటలను శ్రీ జాన్సన్ పునరుక్తి చేశారు.

"మేము అక్కడ (వియత్నాంలో) వుంటాము" అని తాను శ్రీ సాకెకు సమాధానం ఇచ్చినట్లు, ఆయన చెప్పారు.

"మేము దురాక్రమణను ప్రతిఘటించవలసి వున్నది. ప్రతిఘటిస్తాము. దురాక్రమణను వ్యతిరేకించబడిన మరుక్షణంలో సైనిక చర్యలు కూడా నిలిచిపోతుంది" అని తాను చెప్పానని శ్రీ జాన్సన్ అన్నారు.

టోంకిన్ అఖాతంవద్ద అమెరికా, ఉత్తర వియత్నాం యుద్ధనౌకలకు ఘర్షణ జరిగినప్పుడు అమెరికా పార్లమెంటు ఉభయ సభలు సమావేశమై గత సంవత్సరం ఆగస్టునెలలో చేసిన తీర్మానాన్ని అనుసరించి తనకు పూర్తి అధికార మీయ బడిందని శ్రీ జాన్సన్ అన్నారు.

వియత్నాంలో దురాక్రమణలను ప్రతిఘటించడానికి అవసరమైన అన్నిచర్యలూ తీసుకొనేందుకు ఈ తీర్మానం తనకు అధికారమిచ్చినదని, పార్లమెంటు కోరినపక్షంలో ఏక్షణంలోనైనా ఆయుధాలనుంచి ఈ అధికారం ఉపసంహరించుకొనే హక్కు కూడా ఈ తీర్మానంలో కల్పించబడిందని ఆయన వివరించారు.

వియత్నాంలో శాంతికి కొత్త ప్రయత్నాలు అవకాశాలను గురించి రాగల ఎనిమిదిరోజులలో వైట్‌హౌస్‌లో జరిగే సమావేశాలలో చర్చింపబడగలదని ఆయన తెలిపారు.

వియత్నాం అభివృద్ధికి బృహత్ కార్యక్రమం నిర్మాణానికి అమెరికా ప్రయత్నిస్తున్నదని, అక్కడ ఆర్థిక, రాజకీయ రంగాలలో బాగా అభివృద్ధి సాధించబడుతున్నదని శ్రీ జాన్సన్ చెప్పారు.

దక్షిణ వియత్నాంలో అమెరికా కొత్త రాయబారిగా నియమితులైన శ్రీ హెన్రీ కాబట్‌లాడ్జ్ వైట్‌హౌస్‌లో పార్లమెంటు సభ్యులతోను, పత్రికలు, కార్మికవర్గాలు, ఉద్యోగులలో జరిగే చర్చలలో పాల్గొంటారని ఆయన తెలిపారు.

వైట్‌హౌస్‌ముందు ప్రదర్శనలు

వియత్నాం యుద్ధంలో అమెరికా జోక్యానికి నిరసన తెలుపుతూ, నిన్న వైట్‌హౌస్ ముందు 500 మంది ప్రదర్శనలు జరిపారు.

వారికి వ్యతిరేకంగా మరికొందరు ప్రదర్శకులు నినాదాలుచేస్తూ, కమ్యూనిస్టులని విమర్శిస్తూ, వారిపై ఎర్రరంగు గుడ్లను విసిరారు. ఈ రెండువర్గాల మధ్య జరిగిన సంఘర్షణల సందర్భంగా కొన్ని అరెస్టులు జరిగాయి.

ఉత్తర వియత్నాంచే అమెరికా విమానాల కూల్చివేత

పారిస్, ఆగస్టు 9 : హనోయ్, హైఫాంగ్ రాష్ట్రాలలోను, వినహ్‌బరంపై దాడి జరిపిన ఆరు అమెరికా విమానాలను నేడు ఉత్తర వియత్నాం కూల్చివేసిందని ఉత్తరవియత్నాం వార్తాసంస్థ తెలిపింది.

నిన్న ఉత్తర వియత్నాంలోని దిన్‌హీ, ఫుటో రాష్ట్రాలలో మూడు అమెరికా జట్ విమానాలు కూల్చివేసినట్లు ఇదివరకే వార్తాసంస్థ తెలిపింది.

దక్షిణ వియత్నాంలో ఘోరమైన సన్నివేశం

సైగాన్, ఆగస్టు 10 : దక్షిణ వియత్నాంలోని మధ్యసీమప్రాంతం లంబయాయిలోనం జరుగుతున్న పోరులో నిన్నరాత్రి కీలక స్థావరమైన దుకో కిరీటంపై దక్షిణ వియత్నాం జరిగిందని, వీట్‌కాంగ్‌లు ఎక్కువ నష్టపడ్డారని తెలుస్తున్నది.

ప్రభుత్వపక్షానికి కొద్దినష్టం మాత్రమే సంభవించినదని అమెరికా ప్రతినిధి చెప్పారు.

నిన్నరాత్రి అంతా యుద్ధం జరిగిందని, ఇంకా కొనసాగుతున్నదని వార్తవచ్చినట్లు ఆ ప్రతినిధి చెప్పారు.

కంబోడియా సరిహద్దును సమీపించిన దూరంలోవున్న ట్యుకో కిరీటంపై నిన్నరాత్రి గంటసేపు తుపాకులతో దాడిజరిగింది.

—:o:—

శాసనసభ సమావేశం 3 రోజులు పొడిగింపు

ఉప సభాపతి ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 10 : రాష్ట్ర శాసనసభ సమావేశాలు ఆగస్టు 21 వ తేదీవరకు జరుగుతాయని ఉపసభాపతి నిన్న సభలో ప్రకటించారు.

రాయలసీమ క్షామపరిస్థితులు, శాసనసభ న్యాయస్థానాలకు మధ్య వ్యతిరేకంగావున్న సమస్యలను ప్రస్తుత సమావేశ కాలంలో రెండు సాయంత్రాలు చర్చించేందుకు సభా వ్యవహారాల సంప్రదింపుల సంఘం నిర్ణయించినది.

కార్యక్రమం ప్రకారం శాసనసభ పద్దులు సమావేశం ఆగస్టు 18 వ తేదీలో ముగియవలసి వుంది. ఆగస్టు 13, 21 తేదీలు అనధికార దినములు. 1965 ఆంధ్రప్రదేశ్ దేవాదాయబిల్లుపై చర్చకు ఆగస్టు 11, 12, తేదీలు కేటాయించారు.

కార్యక్రమం వివరాలు ఈ క్రిందివిధంగా వున్నాయి : ఆగస్టు 13 వ తేదీ అనధికార దినము. 14 వ తేదీ : 1965 వ సంవత్సర ఆంధ్రప్రదేశ్ చెరుకుపంట భూమిపన్ను విధింపుబిల్లు, 1965 వ సంవత్సర భారత్ స్టాంపు (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లు. ప్రభుత్వ తీర్మానాలు : 1957 వ సంవత్సర ఆంధ్రప్రదేశ్ జనరల్ సేల్స్‌టాక్స్ షెడ్యూలుకు సవరణ. ప్రత్తి రవాణా నిబంధనలు, రాష్ట్ర గ్రంథాలయ సంఘానికి నలుగురు సభ్యుల ఎన్నికకు సవరణలు. ఆగస్టు 15 వ తేదీ సెలవు. 16 వ తేదీ : ఇతర బిల్లులు. 17, 18 వ తేదీలు : 1965 వ సంవత్సర ఉస్మానియా, ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయాల (సవరణ) బిల్లులు. 19, 20 తేదీలు: ప్రభుత్వ బిల్లులు : 1965 ఆంధ్రప్రదేశ్ గృహనిర్మాణమండలి బిల్లు, 1965 వ సంవత్సర ఎస్టేటులు, జాగీర్ శాసనాలబిల్లుకిందకు భారత్ సైనికుల (రిటెన్షన్) విస్తరణ. 1963 ఆంధ్రప్రదేశ్ సంఘాల నమోదు బిల్లు, 1964 ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర ప్రాంతం) విద్యుచ్ఛక్తి సరఫరా సంస్థల (స్వాధీన విస్తరణ, సవరణ) బిల్లు, 1963 ఆంధ్రప్రదేశ్ దేవాదాయాలు, ఎస్టేట్ల క్రమబద్ధ (సవరణ) బిల్లు. 1963 ఆంధ్రప్రదేశ్ నేర చట్టం (సవరణ) బిల్లు. 1964 ఆంధ్రప్రదేశ్ అభ్యంతర ప్రదర్శన (సవరణ) బిల్లు. 1963 పారిశ్రామిక వివాదాల (ఆంధ్రప్రదేశ్) బిల్లు, 1964 ఆంధ్రప్రదేశ్ బహిరంగ విరోదకేంద్రాలు (విస్తరణ సవరణ) బిల్లు.

ఆగస్టు 21 వ తేదీ : అనధికారదినము.

—:o:—

బందిపోట్లచే 20 మంది అపహరణ

మధ్యప్రదేశ్‌లో సంఘటన

భోపాల్, ఆగస్టు 9 : మధ్యప్రదేశ్‌లోని శివపురి సమీపంలో భిడియాఖండ్ అనే విజోరస్థలంవద్ద 20 మందిని నిన్న బందిపోటు దొంగలుగుంపు ఎత్తుకొని పోయినట్లు నేడిక్కడకు అందిన వార్తవల్ల తెలుస్తున్నది.

ఈ బందిపోట్లనుబాటాకోసం పోలీసులు గాలిస్తున్నారు.

విజోరస్థలానికివచ్చిన 400 మందిపై బందిపోట్లు దాడిజరిపారని, విజోరానికి వచ్చిన పోలీసుశాఖకుచెందిన కొందరిని తుపాకీలో భయపెట్టి, వారి వాహనం స్వాధీనం చేసుకొని, దానిలో 20 మందిని బలవంతంగా ఎక్కించుకుపోయారని తెలుస్తోంది.

ఈ వాహనం కొంతదూరంవెళ్లాక తమకు ఒకరోజు వెంబడిస్తున్నట్లు తెలుసుకొని వారు కాల్పులు జరపగా, లారీ క్లీనరు గాయపడ్డాడు.

ఈరోజు ఇతర ప్రాంతాలనుంచి పోలీసు బృందాలు రావడంతో బందిపోట్లు వాహనాన్ని విడిచిపెట్టి పలాయనం చిత్తగించారు.

బందిపోట్లు ఎత్తుకుపోయినవారిలో ఏడుగురిని ఇంతవరకు పోలీసులు రక్షించారు.

బస్సు - లారీ ఢీకొని 11 మంది మృతి

లండన్, ఆగస్టు 9 : పశ్చిమ ఉత్తరాన గ్రెనెడ్ పట్టణంలో నేడు బస్సు, లారీ ఢీకొని 11 మంది మరణించారని, 19 మంది గాయపడ్డారని పోలీసులు చెప్పారు.

'ముస్లిం బాలికకు కమ్యూనిస్టుకు మధ్య వివాహం చెల్లదు'

కైరో, ఆగస్టు 10 : ముస్లిం అమ్మాయికి, కమ్యూనిస్టుగా వున్న అబ్బాయికి మధ్య వివాహ సంబంధం ఇస్లాం మతం దృష్టిలో చెల్లనేరదు.

ఈ నిర్ణయాన్ని ఆల్ అజహార్ విశ్వ విద్యాలయానికి చెందిన ఒక సంఘం నేడు జారీ చేసింది. ఒక అబిస్సీయన్ తండ్రి తమకు, కమ్యూనిస్టు అని చెప్పబడే ఒక యువకుడిలో గల సంబంధం విషయమై వివరణ జరిపిన అనంతరం ఈ సంఘం తన నిర్ణయాన్ని చెల్లదించింది. కమ్యూనిస్టులు దేవుడు లేదని నాస్తికులు. నాస్తికత్వాన్ని నమ్ముతారు. అని ఆ సంఘం అంది.

ముస్లిం అమ్మాయికి, క్రిస్టియన్ అబ్బాయికి వివాహం జరగరాదని ఇస్లాం నిషేధించినప్పుడు, ముస్లిం అమ్మాయికి, ఒక నాస్తికుడితో వివాహం జరగడానికి ఎలా సమ్మతిస్తుందని ఆ సంఘం ప్రశ్నించింది.

జంట నగరాలలో విద్యార్థుల సమ్మె

దుకాణాలు, బస్సులపై రాళ్లవర్షం

డిటెన్షన్ పద్ధతిరద్దుకు ఆందోళన

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 10 : కొత్త డిగ్రీ కోర్సులో మొదటి సంవత్సరములో డిటెన్షన్ పద్ధతి రద్దుచేయాలని, ఎన్నివిషయాలో తప్పినా దానితో నిమిత్తం లేకుండా రెండవ సంవత్సరంలోకి పంపించాలని, మెమోరాండం రుసుమును అయిదు రూపాయలనుంచి రెండు రూపాయలకు తగ్గించాలని, పాఠ్యక్రమాన్ని మొదటిటరము పూర్తిగాముందాన్నే తెలియచేయాలని కోరుతూ, జంటనగరాల కళాశాల విద్యార్థులు యివాళ సమ్మెచేశారు.

11 గంటలకు ఆబిడ్స్ నుంచి, వివేకవర్ధని కళాశాలనుంచి నగరంలోని వివిధ కళాశాలల విద్యార్థులు వూరేగింపుగా బయలు దేరి నిజాం కళాశాలవరకు వెళ్లారు.

ఆబిడ్స్‌లో కొన్ని దుకాణాలపైన, దారిలోపోయే బస్సులపైన, కార్లపైనగూడా రాళ్లు రువ్వినందున బస్సుల, కిట్టీ, కారుల గాజులు పగిలిపోయినవి. ఆబిడ్స్‌లో కొంతసేపు హోటళ్లు, దుకాణాలు మూసివేశారు.

ప్రతి కళాశాలవద్ద సాయుధ పోలీసులు గస్తీతిరుగుతున్నారు. సంచార పోలీసు జీపులు కూడా నగరంలో తిరుగుతున్నవి. విద్యార్థుల కోర్కెలను విశ్వవిద్యాలయ అధికార్లు ఒప్పుకోవాలని విద్యార్థి సంఘ ప్రతినిధులు ఆందోళన చేస్తున్నారు.

ఈ సమ్మెలో స్త్రీల కళాశాల, వైద్య కళాశాల, ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు చేరలేదు. వైద్యకళాశాలకి కొందరు విద్యార్థులు వెళ్ల ప్రయత్నించగా పోలీసులు అడ్డుకొన్నారు.

కొందరు విద్యార్థిసంఘ ప్రతినిధులు ముఖ్యమంత్రిని కలిసి తమ కోర్కెలను వెల్లడించారు.

వియత్నాంలో

యుద్ధ విరమణకు చైనా ప్రాతికూల్యం

హాంగ్‌కాంగ్, ఆగస్టు 9 : వియత్నాంలో యుద్ధవిరమణకు చైనా నేడు తన వ్యతిరేకతను ప్రకటించింది. భారత్, యుగోస్లావియాల శాంతికృషి అమెరికాకు తగువ్యవధి నివ్వడానికి చేస్తున్న ప్రయత్నం మాత్రమే నని కూడా విమర్శించింది.

పెకింగ్ ప్రభుత్వం అధికార పత్రిక 'పీపుల్స్ డెయిలీ'లో ఈ విషయం ప్రకటింపబడింది.

యుద్ధవిరమణ జరగాలని భారత ప్రధాని లాల్‌బహదూర్‌శాస్త్రి, యుగోస్లావ్ ప్రధాని టిటోలు చేసిన విజ్ఞప్తి వాస్తవపరిస్థితి తెలియనివారిని మోసపుచ్చడానికి ఉద్దేశించినదని ఈ పత్రిక వ్రాసింది.

దక్షిణ వియత్నాంకు అమెరికా ఆదనపు సేనలు పంపడానికి, తిరిగి దాడికి ఉపక్రమించడానికి అమెరికా దురాక్రమణదారులకు తగు వ్యవధినీయడానికి, సమయం వచ్చినపుడు వారు ఇండో—చైనాలో తమ యుద్ధాన్ని విస్తరించడానికి అవకాశం కల్పించడానికి ఇది ఉద్దేశింపబడినదని 'పీపుల్స్ డెయిలీ' వ్రాసింది.

టిటో, భారత్‌లోని అభివృద్ధి నిరోధకులు అమెరికాకు రాజకీయ తొత్తులుగా ఇతర దేశాలను లాగడానికి యత్నిస్తున్నందువల్ల వారు వ్యతిరేకులైనారని ఆ పత్రిక వ్రాసింది.

ఆర్. టి. సి. సంఘ ఉద్యోగుల సమ్మెవిరమణ

కోరికలు ఆమోద ఫలితం : కార్యదర్శి ప్రకటన

విజయవాడ, ఆగస్టు 10 ఇక్కడ బస్ స్టాండు ఎదురుగా యిప్పటికి ఆరు రోజుల పాటు సాగుతున్న కృష్ణా జిల్లా ఆర్. టి. సి. ఉద్యోగుల నాయకుల నిరాహారదీక్ష యీ సాయంత్రంతో అంతమయింది. 5 వ తారీఖునుంచి కృష్ణా జిల్లా సంఘ కార్యదర్శి శ్రీ టి. వెంకటేశ్వరరావు నాయకత్వాన ముగ్గురు నిరాహార దీక్ష సాగిస్తున్నారు. వారి కోరికలు దాదాపు అన్నీ ఆమోదింపబడి అమలు జరపబడుతున్నవి. కనుక నిరాహారదీక్ష విరమిస్తున్నారని నాయకులు శ్రీ టి. వెంకటేశ్వరరావు "ఆంధ్ర పత్రిక" ప్రతినిధితో చెప్పారు.

సమితి కార్యకలాపాల్లో భారత్ పాత్ర: ఫ్రెంచి మంత్రి ఆండ్రీ ప్రశంస

న్యూఢిల్లీ, ఆగస్టు 10: "ఐక్యరాజ్యసమితి ఈనాడు ఇలా స్థిరంగా వుండడానికి భారత్ అందులో ఒకభాగంగా వుండడమే కారణం అని ఫ్రెంచి సాంస్కృతిక వ్యవహారశాఖా మంత్రి శ్రీ ఆండ్రే మాల్రాక్స్ సమితిలో భారతప్రాతను ప్రశంసిస్తూ చెప్పారు.

శ్రీ మాల్రాక్స్ గౌరవార్థం నిన్నరాత్రి కేంద్ర విద్యామంత్రి శ్రీ ఎమ్. సి. చాగ్లా విందు చేశారు. ఈ ప్రపంచం నుంచి భారత్ మాయమైపోవడమే సంభవిస్తే ఏంజరుగుతుంది"? —అని శ్రీ మాల్రాక్స్ అంటూ, "ఇదివరలో ఒకదేశం వుండేది. అది తాను నమ్మిన విషయాన్ని మహాధైర్యంతో చెప్పగలిగేది అని ప్రజలు అప్పుడు చెప్పుకుంటారు" అని శ్రీ మాల్రాక్స్ అన్నారు.

భారతీయ జీవితంపై గాంధిజీ ప్రభావాన్ని గురించి కూడా ఆయన గొప్పగా మాట్లాడారు. ఈ విందుకు హాజరైనవారిలో ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుస్సేన్, విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్‌లు వున్నారు.

అంతకుముందు శ్రీ చాగ్లా భారత్—చైనా సంబంధాల గురించి ప్రస్తావించారు. (ఫ్రెంచిమంత్రి భారత్‌కు వచ్చేముందు చైనాను సందర్శించి వున్నారు.)

భారత్ ఎప్పటికీ శాంతి, స్నేహాలను వాంఛించింది. అయితే ఒకదాని సమైక్యతను, గౌరవాన్ని మరొకటి గౌరవిస్తేనే రెండు దేశాలు స్నేహంగా వుండగలవు అని శ్రీ చాగ్లా అన్నారు.

చైనాతో ఇప్పటి సంబంధాలు ఇలా వుండటానికి చైనా ప్రవర్తనే కారణమని ఆయన అన్నారు.

భారత్, ఫ్రాన్స్ దేశాల మధ్య దీర్ఘకాలంగా వుంటూన్న సాంస్కృతిక సంబంధాల గురించి శ్రీ చాగ్లా ప్రస్తావించి, ఈ రెండు దేశాల మధ్య కుదుర్చుకొన దలచుకొన్న ఒప్పందం పూర్తిగా అమలుపరచటం జరుగుతుందని అన్నారు.

అశోక్ హోటల్‌లో జరిగిన ఒక సాంస్కృతిక కార్యక్రమాన్ని ఫ్రెంచిమంత్రి చూచారు. ఆ కార్యక్రమంలో ఇంద్రాణి రెహ్మాన్ భరత నాట్యం కూడా వుంది.

ప్రధాని శాస్త్రితో చర్చలు

శ్రీ మాల్రాక్స్ వివిధ అంతర్జాతీయ సమస్యలగూర్చి నిన్న సాయంత్రం ఒక గంటసేపు ప్రధాని శ్రీ శాస్త్రితో చర్చలు జరిపారు. ఆయన శ్రీ స్వరణ్‌సింగ్‌ను కూడా కలుసుకున్నారు. ఈరోజు ఆయన రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతులను కలుసుకుంటారు.

భారత—ఫ్రాన్స్‌ల మధ్య కుదుర్చుకోదల్చుకున్న ఒప్పందానికి త్వరలో తుదిరూపం ఇచ్చేవిషయంలో తాను శాయశక్తులా కృషి చేస్తానని ఫ్రెంచిమంత్రి శ్రీ చాగ్లాకు హామీ ఇచ్చినట్లుగా తెలుస్తోంది.

ఫ్రాన్స్‌లో నెహ్రూ ప్రదర్శన

న్యూయార్క్, మాస్కో, లండన్‌లలో జయప్రదంగా జరిగిన నెహ్రూ ప్రదర్శనను ఫ్రాన్స్‌లో కూడా జరపాల్సి సూచించగా ఆయన హృదయపూర్వకంగా పూర్తిచేశారు. మొన్నరాత్రి శ్రీ మాల్రాక్స్ చైనానుంచి విమానంలో ఇక్కడికి వచ్చారు. ఆయన నిన్న శాంతివన్‌ఘాట్‌కు వెళ్ళి స్వర్గీయ నెహ్రూ సమాధిపైన పూలగుచ్ఛాన్ని వుంచారు.

భారత్—ఫ్రాన్స్ సాంస్కృతిక, సాంకేతిక సహకార ఒప్పందాన్ని రచించే విషయాలలో శ్రీ మాల్రాక్స్ భారతీయ నాయకులతో సంభాషణలు జరుపుతారు.

నెహ్రూ ప్రదర్శన వచ్చేవిడాది పారిస్‌లో జరుగవచ్చు.

భారత శిల్పాలు, కంచునిగ్రహాలు, బౌద్ధ కళాం ప్రదర్శనలను పారిస్‌లో జరిపే విషయంలో శ్రీ మాల్రాక్స్ తన ఉత్సాహాన్ని వెలిబుచ్చారు.

—:o:—

ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం

శాసన సభ కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటుపై ఆక్షేపణ

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 10 : శాసనసభ పోలులోని కాంగ్రెస్ శాసనసభపార్టీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం జరపడం సబబైన విషయమా కాదా అనే ప్రశ్నను నిన్న శాసనసభలో శ్రీ టి. కె. ఆర్. శర్మ లేవనెత్తారు.

తాను ఈ వ్యవహారాన్ని సభ్యుల దృష్టికి వదలిపెడుతున్నామని సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి అన్నారు.

కాంగ్రెస్ శాసనసభాపార్టీ కార్యాలయంలో పార్టీ కార్యవర్గ సమావేశం జరుగుతుందని ప్రదేశ్ కాంగ్రెస్ కార్యాలయంవారు జారీ చేసిన సర్క్యులర్‌ను నిన్న శాసనసభలో ప్రశ్నోత్తరాలు అయిన వెంటనే శ్రీ శర్మ సభాపతి దృష్టికి తీసుకువచ్చారు. ఆ పార్టీవారు తమ సమావేశాన్ని ఇక్కడ జరుపుకోనందుకు మీరు అనుమతియిచ్చారా ? అని శ్రీ శర్మ సభాపతిని ప్రశ్నించారు.

సభాపతి : నేను ఏ పార్టీకి అనుమతి యివ్వలేదు. ఎవరూ నా అనుమతి కోరలేదు.

తాను ఈ విషయాన్ని సభ్యుల విజ్ఞతకు వదలివేయాలని కోరుతున్నట్లు సభాపతి చెప్పారు. శాసనసభ్యులు మాత్రమే తమ పార్టీలను కేటాయించిన గదులలో సమావేశాలు, సభాద్వ్యవహారాలను సంబంధించిన విషయాలు మాత్రమే చర్చించగలరని తాము భావిస్తామని సభాపతి పేర్కొన్నారు.

శ్రీ రెడ్డి : శాసనసభ అనుమతి నిర్బంధంతో ఎట్టి సంబంధంలేని సంస్థ సమావేశం ఏర్పాటు చేయడమే ఇందులోని అభ్యంతరకరమైన విషయం.

ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి ఈ దశలో జోక్యం చేసుకుని తాను ఈ వ్యవహారం శ్రీ టి. కె. ఆర్. శర్మతో చర్చించగలనన్నారు. "పార్టీ సమావేశాన్ని శాసనసభా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసుకోవడం అభ్యంతరకరమని ఎవరైనా భావిస్తే అక్కడ సమావేశం ఏర్పాటు చేసుకోవాలనే అనుక్తి మాకులేదు" అని ముఖ్యమంత్రి చెప్పారు.

కాశ్మీర్: థాంట్ ఆందోళన

[1 వ పేజీ తరువాయి]

మొత్తమూ దురాక్రమణ దారుల సవాలును ఎదుర్కొనడానికి సన్నద్ధం కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

అయితే ఆందోళన చెందవలసిన అవసరం లేక పోయినప్పటికి, పాకిస్తాన్‌కు గట్టిగా జవాబు యివ్వడానికి మనం ప్రశాంతంగా, సమాయత్తం కావాలని ఆయన పేర్కొన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు: "అదృష్టవశాత్తు మన ప్రజలలోని పక్వత్వం వల్లనూ ధైర్యం వల్లను, జాతీయ నాయకులు అందజేస్తున్న సహాయ సహకారాల వల్లను ఆర్థిక పునర్నిర్మాణ కృషిలో మనం ముందంజ వేయగలుగుతున్నాము. అయితే మన సరిహద్దుల భద్రతకు ముప్పును తీసుకొని రాగలమని బెదిరించడం ద్వారాను, అంతరంగికంగా కల్లోలాన్ని సృష్టించడానికి నిద్రాహారాలు మానకుండా కృషిచేస్తూ మన పురోగతిని నిరోధించడానికి పాకిస్తాన్ యత్నించినంత మాత్రాన ఆర్థికాభివృద్ధి సాధనకు భారత జాతి చేస్తున్న అవిరత కృషిలో పాలు పంచుకోవాలన్న మన కృత నిశ్చయం ఏ మాత్రం సడలదు."

"భారత జాతి మొత్తం, దానిలో అంతర్భాగంగా వున్న కాశ్మీర్ ప్రజలు బలప్రయోగానికి తలవొగ్గరు. కాశ్మీర్‌పై క్రొత్తగా దురాక్రమణకు దిగిన పాకిస్తాన్‌కు, దానిని ఆ చర్యకు ప్రోత్సహించిన దాని మిత్రులకు ఈ విషయాన్ని విరూపించ వలసి వుంది. ఇందుకు గాను రక్తపాతంతో కూడిన దాడి రూపాన్ని ధరించిన ప్రస్తుత పరిస్థితిని ఎదుర్కొనడానికి మనం నిర్విరామమైన, ప్రత్యేకమైన కృషి చేయవలసి వుంది.

"పాకిస్తాన్ దురాక్రమణ దారుల దాడికి గురి అయిన ప్రాంతాలలోని ప్రజలు భయాందోళనలో తీవ్రమవ్వడమే కాక వారి నిబ్బరం ఉన్నత స్థాయిలో వుంది. పాక్ బందిపోట్ల ఆచూకీని తెలుసుకోవడంలో అధికారులకు వారు శాయశక్తులా సహాయపడుతున్నారు. శత్రువు చేతిలో ఇబ్బందులకు గురి అవుతున్న సహోదరులైన నా సోదర భారత పౌరులకు హృదయ పూర్వకమైన సానుభూతిని తెలుపుతున్నాను"

రాష్ట్రంలో శాంతి, భద్రతల పరిస్థితికి ముప్పును తీసుకొని వచ్చే ఎలాంటి కార్యకలాపాలో ఆత్యం చేసుకొన్నా 'తీవ్రవాదుల' రీతుకొడగలమని కాశ్మీర్ ప్రభుత్వం, స్టేట్ ఫ్రంట్ నాయకులను, పవిత్ర అవేష్ కార్యనిర్వహణ సంఘం నాయకులను హెచ్చరించినట్లు తెలుస్తున్నది.

మార్కెట్ ధరలు

హైదరాబాదు

హైదరాబాద్, ఆగస్టు 10 : కె. ఇయు ప్రకాశ్‌రావు అండ్ కంపెనీ, ఉస్మాన్‌గంజ్ హైదరాబాద్.

1. తెల్ల జొన్నలు	75—83
2. చస్తి జొన్నలు	
3. పచ్చ జొన్నలు	66—69
4. పసుపు	102—103
5. కందులు	90—94
6. ఎర్రకందులు (చిన్నవి	80—85
7. పెసలు	80—84
8. మినుములు	62—67
9. బంకలు	
10. శనగలు	130—135
11. ఉలవలు	60 65
12. బెల్లము	34—50
13. మిర్చి	160—235
14. చింతపండు	175—225
15. ఉల్లిగడ్డ	15—20.75
16. గోధుమలు	118—125
17. ఎర్ర గోధుమలు	90—95
18. మక్క గోధుమలు	110—120
19. కుసుమలు	80—84
20. నువ్వులు	150—180
21. ఖరాతి పలుకు చిన్నది.	124—128
22. ఖరాతిపలుకు పెద్దది	160—162
23. ఆముదాలు	85—88
24. ప్రత్తి గింజలు	58—60
25. మంచినూనె	
26. పెద్ద కుంచిపప్పు	125—129
27. చిన్న కుంచిపప్పు	114—116
28. మిరపప్పు	93—96
29. పెసరపప్పు	118—122
30. శనగపప్పు	140—145
31. సిరికనగపప్పు	120—124
32. అంకపప్పు	
33. ధనియాలు	205—210
34. ఖరాతికాయ	60—70

వెండి మార్కెట్

హైదరాబాద్, ఆగస్టు 10 : సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య, వెండి బంగారం, సరుకులు, సిద్ధియాంబర్ బజార్, హైదరాబాద్, ఫోన్ నెంబరు 43080.

1. వెండి 1 కిలోగ్రాము	రు. 295—00
2. వెండి 10 గ్రాములు	రు. 3.00

మద్రాస్ మార్కెట్

వెండి ధరలు

మద్రాసు, ఆగస్టు 10 :

వెండి కిలోగ్రాం	రు. 308—00
వెండి బిల్లరధర 10 గ్రాములు	రు. 3—10

వేరుశనగనూనె

మద్రాసు గిడ్డంగివద్ద బిల్లరగా 100కిలో గ్రాములు రెడీ	రు. 280—00

వేరుశనగకాయలు

బోల్డు 80 కిలోగ్రాములు	
సుపీరియర్	
కొడై పటాణి	రు. 111—112—00

ఆముదం

100 కిలోగ్రాములు

తిరువత్తూరు	రు. 218—00

కొబ్బరినూనె

క్వీలన్ ఎం. ఎస్.	రు. 80—00
ఆలోప్	రు. 79—00
రాజా	రు. 79—00

వేరుశెనగపిండి

72 కిలో బస్తా	రు. 36—00

పిన్నలను పట్టుకొని పెద్దలను వదలివేయడం జరుగుతోంది

అవినీతి నిర్మూలన చర్యలపై పార్లమెంటరీ సంప్రదింపుల సంఘంలో విమర్శ

న్యూఢిల్లీ, ఆగస్టు 10 : పార్లమెంటరీ సంప్రతింపుల సంఘం నిన్న ఇక్కడ సమావేశమై ప్రభుత్వం తీసుకుంటున్న అవినీతి నిరోధక చర్యలను సమీక్షించింది. ప్రభుత్వం చర్యలు ఈవరకే "చెప్పుకోదగినంత ప్రభావాన్ని" చూపివున్నాయని ఒక అధికార పత్రం తెలియజేసింది.

అవినీతినిరోధం, పరిపాలనలో నిజాయితీ విషయాలపైవున్న ఈ సంఘం ప్రథమ సమావేశానికి రేవేయాంగశాఖామంత్రి శ్రీ జి. ఎల్. నందా అధ్యక్షత వహించారు.

చర్చలో కొంతమంది సభ్యులు ప్రభుత్వ చర్యలను స్థూలంగా సమర్థించారు. అయితే కొంతమంది సభ్యులు పరిపాలనలో జరిగే అలసత్వాన్ని నివారించడానికి ఇంకా తీవ్రచర్యలు తీసుకోవాలని కోరారు. చిన్నవాళ్ళను అవినీతి నేరాలకు పట్టుకోవడం, శిక్షించడం జరుగుతున్నప్పటికీ పెద్దవారిని వదిలివేయడం జరుగుతున్నదని

4వ ఫైనాన్స్ కమిషన్ సిఫారసులు:

68 రకాల వస్తువులపై ఎక్సయిజ్ సుంకంలో రాష్ట్రాలకు వాటా

న్యూఢిల్లీ ఆగస్టు 10 మొత్తం 68 రకాల వస్తువులపై విధించబడే కేంద్ర ఎక్సయిజ్ సుంకంలో రాష్ట్రాలకు వాటా యివ్వాలని నాల్గవ ఫైనాన్స్ కమిషన్ సిఫారసు చేసింది.

ఇదివరకటి ఫైనాన్స్ కమిషన్ మాత్రం, 35 వస్తువులపై విధించే ఎక్సయిజు సుంకంలోనే రాష్ట్రాలకు పాలు యివ్వాలని సూచించింది.

ఇప్పుడు నాల్గవ ఫైనాన్స్ కమిషన్ చేసిన సిఫారసును కనుక ఆమోదించి, అమలు జరిపినట్లయితే, రాష్ట్రాలకు అందు సంవత్సరాలకాలంలో వేలకోట్లు రూపాయల సొమ్ము లభ్యమవుతుంది.

కంపెనీలపై విధించే పన్నులో కూడా తమకు వాటావుండాలన్న కొన్ని రాష్ట్రాల వాదాన్ని గురించి కమిషన్ ప్రస్తావిస్తూ, ఈ విషయం, తన పరిధిలకు నిషేధించిన అంశాలలో లేదని పేర్కొన్నట్లు తెలిసింది.

కేంద్రం ఇంతవరకు రాష్ట్రాలకు ఇచ్చిన ఋణాలను తిరిగి చెల్లించే విషయంలో రాష్ట్రాల ప్రతినిధులతోకూడిన ఒక నిపుణుల సంఘాన్ని నియమించాలని కమిషన్ సూచించినట్లు తెలుస్తున్నది.

ఈ సంఘం ఋణాల చెల్లింపు సమస్యను కూలంకషంగా పరిశీలించి, వాటిపై విధించగల వడ్డీరేట్లను, వాటిని తిరిగి చెల్లించవలసిన గడువును నిర్ణయిస్తుంది.

మొదటి మూడు పంచవర్ష ప్రణాళికల కాలంలో నీటిపారుదల, విద్యుచ్ఛక్తి తదితర పథకాల అమలుకోసం కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలకు కొన్ని కోట్ల రూపాయలను అప్పుగా యిచ్చింది. కేంద్రప్రభుత్వం ఈ సొమ్మును ప్రజలనుంచే కాకుండా విదేశ ప్రభుత్వాలనుంచి, ప్రపంచబ్యాంకునుంచి కూడా అప్పుగా తెచ్చింది. దీనిని అది తిరిగి చెల్లించవలసివుంది.

కేంద్రప్రభుత్వం అమ్ముకంపన్నుస్థానం విధించే ఎక్సయిజు సుంకాలలో రాష్ట్రాల వాటాపైయమై కమిషన్‌లోని ఇతర సభ్యుల అభిప్రాయంతో శ్రీ మోహన్‌లాల్ గౌతమ్ అనే సభ్యుడు మాత్రం ఏకీభవించలేదు.

ఉత్తరప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, మైసూరు వంటి రాష్ట్రాలలో ప్రభుత్వోద్యోగుల వేతనాల స్కేళ్ళను గురించి పరిశీలన జరపడానికి నియమించబడిన సంఘాలు ఇటీవల చేసిన సిఫారసుల ఫలితంగా ఆ రాష్ట్రాలకు కేంద్రం ఎంతమేరకు సహాయం చేయవలసింది కమిషన్ తనకు తానే సిఫారసు చేయాలని ఆయన పేర్కొన్నారు. అంతేకాని కమిషన్ సిఫారసులను పరిశీలించి కేంద్రం చేయదగు సహాయంపై నిర్ణయం తీసుకొనే బాధ్యతను రాష్ట్రపతికి వదలివేయరాదని శ్రీ గౌతమ్ తెలిపారు.

వేతననిర్ణాయక సంఘాలు అందజేసిన నివేదికలను ఆ యా రాష్ట్రప్రభుత్వాలు గత నెలాఖరులో ఫైనాన్స్ కమిషన్‌కు సమర్పించాయి.

—:o:—

గడ్డి నుంచి కాగితం

న్యూఢిల్లీ, ఆగస్టు 9 : ఇప్పుడు గడ్డి నుంచి కాగితం తయారు చేయవచ్చు. ఇంతవరకు ఇందుకోసం దారుపిష్టం మొదలైనవి వాడుతున్నారు. ఇప్పుడు వరిగడ్డితో పిష్టం తయారుచేసి మేలిరకం కాగితాన్ని పుష్కలంగ నందులకు అనువైన పరిస్థితి ఏర్పడింది.

డెహ్రాడూన్‌లోని ఆటవీ పరిశోధన సంస్థవారు ఇందుకు మార్గాన్ని కల్పించారు. దారుద్రవ్యాలనుగాని, సాధారణ గడ్డి పిష్టాన్నిగాని కలపకుండా వట్టి ఎండుగడ్డితో కాగితం తయారుచేసేందుకు వీలైన పిష్టాన్ని ఈ సంస్థవారు తయారుచేశారు.

పైలట్—కర్మాగారంలో ఆ పిష్టాన్ని ఉపయోగించి కాగితం తయారు చేశారు.

ఇథియోపియా సామ్రాట్ హైలీసెలాసీ ఈ నెల 5వ తేదీన నైరోబీ వచ్చినప్పు విమానాశ్రయంలో కెన్యా అధ్యక్షుడు జోమో కెన్యాట ఆయనకు స్వాగతమిచ్చి ఆలింగనం చేసుకుంటున్నారు.

దేశంలో నిరక్షరాస్యత నిర్మూలనపట్ల అశ్రద్ధ

—శ్రీ కామరాజ్ విమర్శ

న్యూఢిల్లీ, ఆగస్టు 9

స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశంలో నిరక్షరాస్యత నిర్మూలనకు తగు శ్రద్ధ చూపలేదని కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కామరాజ్ నేడిక్కడ విద్యా సంఘానికి చెప్పారు.

శ్రీ కామరాజుతో విద్యాసంఘం రెండు గంటల సేపు జరిపిన ఇంటర్వ్యూలో విద్యాసమస్యలపై చర్చించారు.

అతిథి వ్యక్తిగా నిరక్షరాస్యత నిర్మూలనకు జాతీయ నాయకులలో కృతనిశ్చయం, జాతీయస్థాయిలో పెద్దఎత్తున కృషి అవసరమని శ్రీ కామరాజ్ అన్నారు.

దేశమంతటా బాలలందరికి నిర్బంధ, ఉచితవిద్యాబోధన ఉండాలన్నది శ్రీ కామరాజ్ చేసిన సూచనలలో ఒకటి.

మాతృభాష బోధనాభాషగా త్రిభాషా సూత్రాన్ని అమలుజరపాలని, అన్ని పాఠశాలలలోను, విద్యాప్రమాణాలను పెంపొందించాలని కూడా ఆయన సూచించారు.

విశ్వవిద్యాలయస్థాయిలో కూడా ఉచిత విద్యాసౌకర్యం కల్పించాలన్న ఉద్దేశంపట్ల శ్రీ కామరాజ్ సుముఖత వ్యక్తం చేశారని, కొంతకాలంపాటు తీవ్రంగా ఈ పథకాన్ని కొనసాగించినట్లయితే, అవసరమైన నిధులు సమకూరగలవని ఆయన చెప్పారు.

దేశంలో సాంఘిక, ఆర్థిక జీవనంలో భారతమ్యాలున్నందువల్ల విశ్వవిద్యాలయ స్థాయిలో ఉచిత విద్యాసౌకర్యం కల్పనకంటే ప్రత్యామ్నాయమార్గం లేదని ఆయన అన్నారు ధనవంతులకు ప్రత్యేకంగా పాఠశాలలు నెలకొల్పాలన్న అభిప్రాయాన్ని శ్రీ కామరాజ్ వ్యతిరేకించారు.

పేదవారు, ప్రజ్ఞకలవారికి ఉత్తమవిద్య గరపడానికై ప్రత్యేకంగా ప్రోత్సాహం ఇవ్వడానికి తాను సుముఖుడనేనని, కాని ధనవంతులకు ప్రత్యేకించే పాఠశాలల ప్రమాణం విషయంలో తనకు సందేహం కలదని ఆయన అన్నారు.

ఉచితవిద్య అంటే జీతాల మినహాయింపు మాత్రమే కాదని, ఉచితంగా పాఠ్యగ్రంథాలు సప్లయి చేయడం, మధ్యాహ్నభోజన సౌకర్యం కలుగజేయడం, 'స్కూలు యూనిఫారం'లు కూడా ఇవ్వడం అవసరమని, ఇది అంతా చాల ఖర్చుతోకూడినదయినా, దానికై దేశం నిధులను సేకరించాలని ఆయన చెప్పారు.

త్రిభాషాధ్యయనం సమస్యను గురించి శ్రీ కామరాజ్ ప్రస్తావిస్తూ, మాతృభాషలో విద్యాబోధన జరిగినా, దేశంలోని ప్రత్యేక పరిస్థితులదృష్ట్యా మూడు భాషలు తెలిసి వుండడం వాంఛనీయమని ఆయన అన్నారు.

అయితే విద్యార్థులందరికి మూడుభాషల బోధనలలోగల ఇబ్బందులను, పాఠ్యపుస్తకాలకై భారాన్ని ఆయన అంగీకరించారు.

ప్రజాస్వామ్యం, సోషలిజం ప్రతిపదికపై పటిష్టమైన, ఆరోగ్యవంతమైన సమైక్య సమాజ నిర్మాణానికి తోడ్పడేదిగా విద్యవుండాలని శ్రీ కామరాజ్ అన్నారు.

పిల్లలకు చిన్నప్పటినుంచి పాఠశాలలో ఇతర ప్రాంతాలలో ప్రజల జీవనాన్ని గురించి తెలియజెప్పాలని, దేశంలో ఇతర ప్రాంతాల వారిని అవగాహన చేసుకున్నందువల్ల జాతీయ సమైక్యత ఉత్తమంగా పెంపొందగలదని శ్రీ కామరాజ్ అన్నారు.

—:o:—

ఇండోనేసియాచేత్వరలో అణుబాంబు ప్రయోగం

జకార్తా, ఆగస్టు 10 : ఇండోనేసియా తన మొట్టమొదటి అణుబాంబును "త్వరలో" ప్రయోగిస్తుందని ఇండోనేసియా పార్లమెంటు స్పీకరు శ్రీ అరుణ్ కర్తావినాటా పునరుద్ఘాటించారు.

"ఇండోనేసియాలో తయారయిన బాంబు పేల్చడాన్ని ఇండోనేసియాలోని ప్రజలు యావన్మందీ తప్పకుండా హర్షిస్తారు" అని ఆయన అన్నట్లు ఇండోనేసియా అధికార వార్తాసంస్థ అంటారా తెలియచేసింది. ప్రస్తుతం ఇండోనేసియాలో పర్యటిస్తున్న చైనా పార్లమెంటు సభ్యుల గౌరవార్థం గత రాత్రి చేసినవిందులో శ్రీ కర్తావినాటా ప్రసంగించినట్లు అంటారా తెలియచేసింది.

"అణుశక్తి ఉపయోగంపై చేసినపట్టాన్ని ప్రజలు హర్షించారు. దేశం అణుబాంబును కలిగి వుండడాన్ని కూడా వారు హర్షిస్తారు" అని స్పీకర్ కర్తావినాటా అన్నారు.

"చైనా విప్లవాల విజయాలలో చైనా చేసిన అణుబాంబు ప్రయోగాలు ముఖ్య సంఘటనలవంటివి" అని ఆయన ప్రశంసించారు.

(ఇండోనేసియా త్వరలోనే అణుబాంబును ప్రయోగించగలదని ఇండోనేసియా అధ్యక్షుడు సుకర్నో ప్రకటించివున్న సంగతి చదువరులకు విదితమే. బ్రిగేడియర్ జనరల్ సుర్యోనో, నవంబరు 5వ తేదీన అబ్జర్వర్స్ ఆ [illegible] సమావేశం జరిగిన తర్వాత [illegible] ప్రయోగం జరగవచ్చని చెప్పివున్నారు).

రైల్వే లైన్లలో పూర్తి మార్పు అసాధ్యం

దక్షిణ రైల్వే జనరల్ మేనేజర్ అభిప్రాయం

మధురై, ఆగస్టు 7: దేశంలో ఉన్న సుమారు మీటర్‌గేజి రైలు మార్గాలను బ్రాడ్‌గేజి మార్గాలుగా మార్చటానికి 2,000 కోట్ల రూపాయలు ఖర్చు కానున్నదని మొత్తం మూడవ ప్రణాళికా కాలంలో రైల్వేలకు కేటాయించిన మొత్తం సొమ్ము సమస్త అధికమనీ, దక్షిణ రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ బి. పి. గంగూలీ విన్న వెప్పారు.

రైల్వే లైన్ల మార్పులు, కొత్త వాటి నిర్మాణము చేసే స్థోమత రైల్వేవారికి లేదని, వాటిపై నిర్ణయాలు చేయగల అర్హత రైల్వే మంత్రిత్వశాఖకు లేదని, ప్రణాళికా సంఘానికి యిందుకు నిర్ణయాలు చేయగల అర్హత ఉన్నదని ఆయన చెప్పారు.

రైల్వే సత్వర ఆధునికీకరణకు రైల్వే మంత్రిత్వ శాఖ ప్రయత్నిస్తూనే ఉన్నదని, అయితే "మనం ప్రజాస్వామ్య పద్ధతులలో అభివృద్ధి సాధించటానికి ప్రయత్నిస్తున్నాము కనుక, దేశాభివృద్ధిలో రాజకీయాల ప్రభావం లేకుండా పోదు" అన్నారాయన.

మధుర, రామ్‌నాడ్ వాణిజ్య మండలి రైల్వే లైన్లన్నింటినీ బ్రాడ్‌గేజి చేయవలసిందిగా కేంద్ర రైల్వే శాఖ ఉపమంత్రికి సమర్పించిన విజ్ఞప్తి పత్రానికి సమాధానంగా శ్రీ గంగూలీ పై విషయాలు వెల్లడించారు.

క్రీడారంగం

నాటింగ్‌హాం టెస్టులో దక్షిణాఫ్రికా గెలుపు

నాటింగ్‌హామ్, ఆగస్టు 10 ఇక్కడి జరిగిన రెండవ క్రికెట్ టెస్టులో దక్షిణాఫ్రికా జట్టు, ఇంగ్లండ్ జట్టును 94 పరుగుల లేదాతో ఓడించింది

లుదిస్కోరు: దక్షిణ ఆఫ్రికా మొదటి ఇన్నింగ్స్— 269 పరుగులు, రెండవ ఇన్నింగ్స్ 289 పరుగులు.

ఇంగ్లండ్ మొదటి ఇన్నింగ్స్ 240 పరుగులు; రెండవ ఇన్నింగ్స్—బాయ్‌కాట్— 16, బార్బర్— 1, టిట్మస్— 4, స్మిత్— 0, బారింగ్టన్— 1, కౌడ్రే— 20, పారిఫిట్— 86, స్మిత్— 24, పార్క్స్— 44, కర్ట్ రైట్— 0, బి. డి. లార్డర్— 10, అదనపు పరుగులు— 18 మొత్తం 224.

ఉగాండా టెన్నిస్ ఫైనల్స్‌లో వినయ్‌ఖవాస్ విజయం

కంపాలా ఆగస్టు 10: ఉగాండా లాన్ టెన్నిస్‌ఛాంపియన్‌షిప్ పోటీలో పురుషుల సింగిల్స్ ఫైనల్స్‌లో భారతీయ ఆటగాడు విజయధవాన్ నిన్న కీన్యా ఆటగాడు హెన్రీ—డి—సౌజాను 6—3, 6—1 గేముల్లో ఓడించాడు.

పురుషుల డబుల్స్ ఫైనల్స్‌లో భారతీయ ఆటగాళ్లు ధవాన్, సివత్రాలు కెంపీ ఉగాండాకు చెందిన గ్రీన్‌వుడ్, గోడర్‌లను 8—6, 6—1 గేముల్లో ఓడించారు.

తలసరి ఆదాయం లోతనాథన్ చెప్పినది సరికాదని లోహియా

పాట్నా, ఆగస్టు 9 : బిహార్‌లో పలు ప్రాంతాలలో నివసించే 35 కోట్ల జనాభా తలసరి 42 పైసలు ఆదాయం కలదని డాక్టర్ సి. ఎన్. లోకనాథన్ ఇటీవల జరిపిన సర్వేలో తెలిపిన వివరాలను శ్రీ రామమనోహర్ లోహియా నిన్న నవాలు చేశారు.

డాక్టర్ లోకనాథన్ చెప్పిన ఈ అంకె పూర్తిగా అబద్ధం—అని శ్రీ లోహియా అన్నారు. దేశంలో దాదాపు 30 కోట్ల మంది ప్రజలకు తలసరి ఆదాయం 18 పైసలని ఇదివరలో లోహియా చెప్పివున్నారు. సంగతి చదువరులకు విదితమే.



సారి
ఆరెంజ్ బిస్కట్లు
ప్రియమైన
నారింజ
రుచిగలవి
సారి బిస్కట్ అండ్ చాకొలెట్ కం. లి. పూనా-2
243 TEL

ఎదిగే కురుపులా? కండరముల నొప్పా?
వాపుతో బాధా?
నొప్పినుండి
త్వరితమైన ఉపశమనము పొందుటకు
జాన్సన్స్* బెల్లాడొనా ప్లాస్టరు
వాడండి!

జాన్సన్స్ బెల్లాడొనా ప్లాస్టరు ఉపయోగించుటకు తయారుగా ఉంటుంది. దానిని వాడుట ఎంతో సులభము. దానిని వేడిచేయనక్కరలేదు లేక గుడ్డమీద పట్టించనక్కరలేదు. దానిని అంటించుటకు మీకు ప్రత్యేకమైన నైపుణ్యముగాని అర్హతలుగాని అక్కరలేవు. దాని రక్షణకైయున్న ప్లాస్టిక్ కవరును తీసి ప్లాస్టరును బాధగల దేహ భాగముమీద వేస్తే సరిపోతుంది. ప్లాస్టరు మీదనున్న రంధ్రముల వలన ప్లాస్టరు వేయబడిన దేహ భాగమునకు గాలి తగిలి ఎక్కువ సౌఖ్యముగా ఉంటుంది.
* ట్రేడ్‌మార్కు.

ఎల్లప్పుడూ జాన్సన్స్ బెల్లాడొనా ప్లాస్టరును అందుబాటులో పెట్టుకోండి!

జాన్సన్ అండ్ జాన్సన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్
30, ఫోర్బెట్ స్ట్రీట్, బొంబాయి-26

కృతజ్ఞత

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, విజయవాడ మునిసిపల్ కౌన్సిల్ వారికి విజయవాడ పట్టణాభివృద్ధికి ఎక్కువగా బీదల సంక్షేమముకొరకు శ్రీ ఎన్నెము, విజయవాడలోని బాడవపేటకు ఎన్నికలు మరి జారు చేయించుటకుపాటుబడిన మునిసిపల్ చైర్మన్ జనాబ్ SMA ఖుదూస్ సాహెబుగారికి మా సంఘము తరపున కృతజ్ఞతాభివందనములు తెలియజేయుచున్నాము.

యిట్లు
బాడవపేట నివాసుల సంక్షేమ సంఘం. విజయవాడ-2

నిర్మాతలు ఎన్.ఎన్.భట్ & ఎ.రామిరెడ్డి • దర్శకత్వం ఆదుర్తి సుబ్బారావు ఈస్టిండియా లిమిటెడ్

12-8-65 నుండి శ్రీశ్వరమహాల్ - విజయవాడ; రాధాకృష్ణ టాకీస్ - గుంటూరులలో ప్రదర్శింపబడును.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna at the Andhra Patrika Press, Gandhi Nagar, Vijayawada-3. Editor: S. Sambhu Prasad. Phone: Vijayawada 2667 & 2660.